

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :177 | ఆదివారం అక్టోబర్ 18, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

సీఆర్పీఎఫ్ జవాన్ల

పదోన్నతులకు కీలక ప్రతిపాదన

ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకోవాలని సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం దేశవ్యాప్తంగా ఉన్న విభాగాలను ఆదేశించింది.



మిగతాది 2లో

శిశువుల ఆహార ఉత్పత్తుల్లో ఆ

రెండు కలపొద్దు



- ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లపై నిషేధ ప్రతిపాదన.
- శిశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం.
- ముసాయిదాపై సూచనలకు 60 రోజుల గడువు.

మిగతాది 2లో

మూడు దశల్లో సమగ్ర

భూసర్వే



- 285 గ్రామాల్లో సర్వే పూర్తి.. అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ
- వచ్చేనెల చివరినాటికి మొదటి దశ పూర్తికి సన్నాహాలు
- మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారు
- పాలేరు నియోజకవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ
- రెవెన్యూ అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి

భారతీయ సినిమాకు హైదరాబాద్‌ను ప్రధాన కూడలిగా తీర్చిదిద్దుతాం: భట్టి విక్రమార్క

- బతుకమ్మ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక
- వాతావరణ మార్పులు, నీటి సంక్షోభంపై షార్ట్‌ఫిల్మ్‌లతో అవగాహన కల్పించాలి
- యువ సినీ ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం



2లో

లియర్‌జెట్ క్రాష్.. పైలట్‌దే తప్పిదం

- 2023 ముంబయి విమాన ప్రమాదంపై AAIB నివేదిక.
- ప్రతికూల వాతావరణంలో ల్యాండింగ్‌పై శిక్షణ లోపం.
- ఫ్లాపులు పాటించకపోవడమే ప్రమాదానికి కారణమని వెల్లడి.
- విమానంలోని ఆరుగురు ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.



మిగతాది 2లో

కూటమి అభ్యర్థులు గెలవాల్సిందే:

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



మిగతాది 2లో

రేవంత్ రెడ్డి నీటిని విడిచిపెడితే..

చంద్రబాబు ఒడిసిపట్టారు



2లో

- తెలంగాణ నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం.
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే ఆన్ చేశారని విమర్శ.
- కన్నెపల్లి మోటార్ల విషయంలోనూ కాలయాపన చేశారని ఆరోపణ.

ఏపీ నీటిని ఒడిసిపట్టిందని వ్యాఖ్య.

హైదరాబాద్: తెలంగాణ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నంతకాలం ఏపీ పాలకులు ఏమీ మాట్లాడలేదని.. రేవంత్‌రెడ్డి వచ్చాకే వారు కొత్త ప్రతిపాదనలు తెస్తున్నారని పేర్కొన్నారు. నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డి తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఖేత్ బచావో అభియాన్'పై కేంద్ర మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న

మంత్రి తుమ్మల



2లో

- తెలంగాణలో 315 మండలాల్లో కరువు పరిస్థితులు.. కేంద్రం తక్షణ సహాయం అందించాలి
- సూక్ష్మ సేద్యం, మధ్యంతర పంటల విత్తనాలకు ప్రత్యేక అదనపు బడ్జెట్ కేటాయించాలి

పులివెందులలో రెచ్చిపోయిన వైకాపా..

ఎస్పీపై రాళ్ల దాడి

పులివెందుల: కడప జిల్లా పులివెందులలో వైకాపా నేతలు రెచ్చిపోయారు. విధుల్లో ఉన్న ఎస్పీ విశ్వనాథ్‌పై రాళ్లదాడి చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఆయనకు రక్షణగా నిలిచారు. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సందర్భంగా పులివెందులలో ఇవాళ ఉదయం నుంచి చోటుచేసుకుంటున్న ఉద్రిక్త పరిస్థితుల గురించి తెలుసుకున్న ఎస్పీ విశ్వనాథ్ హుటాహుటిన కడప నుంచి పులివెందుల వెళ్లారు. ఆయన రాకను గమనించిన వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. తొలుత డీఎస్పీ మురళీనాయక్ పరిస్థితులను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఆరు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు.



అయినప్పటికీ పరిస్థితులు సాధారణ స్థితికి రాకపోవడంతో నేరుగా ఎస్పీ రంగంలోకి దిగారు. మరో 10 రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. బాష్పవాయు గోళాలను కూడా ప్రయోగించారు.

మిథున్‌రెడ్డి సహా 70 మందిపై కేసులు నమోదు

మరోవైపు అన్నమయ్య జిల్లా పుంగనూరు పోలీసు స్టేషన్‌లో వైకాపా నేతలపై కేసులు నమోదయ్యాయి. శుక్రవారం నామినేషన్ల సందర్భంగా జరిగిన మూడు ఘటనలకు సంబంధించి ఎంపీ మిథున్‌రెడ్డి సహా 70 మందిపై కేసులు నమోదు చేశారు. వైకాపా నేతలు విధి నిర్వహణకు ఆటంకం కలిగించారని.. డీఎస్పీ ప్రసాద్‌తో పాటు ఇద్దరు తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈమేరకు చర్యలు చేపట్టారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 18, 2026

సంపాదకీయం

యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న--బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా?

ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది.

ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నాయని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి. ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న.

ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది.

అయితే ప్రస్తుత సవాల్ ఒక సంప్రదాయ రాజకీయ పక్షం నుంచి వచ్చింది కాదు. రాజకీయ నాయకుల తీరుతెన్నుల పట్ల ఏ మాత్రం సహనం లేని యువ భారతీయులు విసిరిన సవాల్ అది. సంప్రదాయ రాజకీయ ప్రత్యామ్నాయాలను కూడా వారు విశ్వసించరు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాలకులతో ఘర్షణపడినప్పుడు వారు కోల్పోయేది కూడా ఏమీ లేదు. మరి ఇటువంటి యువ భారతీయుల నుంచి సవాల్ ఎదురయినప్పుడు పాలకులు ఎలా ప్రతిస్పందించాలి? వారి ఆగ్రహం పాలకులకు పూర్తిగా ఒక భిన్నమైన రాజకీయ సవాల్‌ను విసిరింది, సందేహం లేదు. ప్రతిస్పందన కూడా భిన్నమైన రీతిలో ఉండితీరాలి. అయితే తాము ఎదుర్కొంటున్న శక్తిని మోదీ ప్రభుత్వం తక్కువగా అంచనా వేసిందని భావించేందుకు ఆస్కారమున్నది.

గత మేలో సీజేపీ తొలుత ప్రజాజీవితంలో ప్రత్యక్షమయినప్పుడు ప్రభుత్వమూ, దాని మద్దతుదారులు దానిని కొట్టివేశారు, తేలికగా తీసుకున్నారు. గౌరవప్రదంగా లేని పేరు, మీమ్స్ ఆధారిత రాజకీయాలు దానిని దూషణ భూషణలకు గురిచేశాయి. సీజేపీతో వచ్చే ముప్పు ఏమీ లేదని భావించినందునే జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దానిని అనుమతించారు. అయితే నీట్ ప్రశ్నపత్రాల లీక్ విషయంలోను, తమ భవిష్యత్తు విషయంలోనూ యువ భారతీయుల వ్యాకులత, ఆగ్రహావేశాలు అంత తేలిగ్గా సమసిపోయేవి కావు. సీజేపీ ఉద్యమం విద్యార్థులు, యువజనులకే పరిమితం కాకుండా విశాల ప్రజాశ్రేణుల మద్దతును పొందింది. నీట్ ప్రశ్నపత్రాల వివాదంపై ప్రభుత్వ ప్రతిస్పందన రాజకీయ పర్యవసానాలకు దారితీసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనివార్యమయింది.

ప్రస్తుత ఉద్యమం ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతోంది. ప్రతిపక్షాలు ఉద్యమించి ఉద్యమించి అలసిపోయి మిన్నకుండి పోతాయని ప్రభుత్వం భావిస్తుందేమో. కానీ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన దృశ్యాలు ప్రజల మనఃఫలకాల నుంచి అంత త్వరగా చెరిగిపోతాయా? యువ నిరసనకారులపై హిందూ రక్షాదళ్ అనే హిందుత్వ బృందం దాడుల విషయమేమిటి? అటువంటి సంఘటనలపై విచారణ తప్పనిసరి. వాటికి జవాబుదారీతనం లేకపోతే ఎలా? మౌనం వహించడం సరికాదు. యువజనులపై పోలీసుదాడుల దృశ్యాలు డిజిటల్ విశ్వంలో వెన్వెంటనే వ్యాపించాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే టీవీ చానెళ్లు సైతం ఆ ఉదంతాలకు సంబంధించిన వార్తల ప్రసారాన్ని ఉపేక్షించలేకపోయాయి.

ఇక్కడ తరాల అంతరం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న మంత్రులు, రాజకీయవేత్తలు ఉన్న ప్రపంచం... రాజకీయ సమాచారాన్ని స్వతస్సిద్ధంగా సృష్టించి, పంచుకుంటూ, స్పందిస్తున్న యువజనులు ఉన్న ప్రపంచం ఒకటి కావు. అవి పూర్తిగా భిన్నమైనవి. ఒక మంత్రి పక్కా ప్రణాళికతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన సందేశం ప్రజలలోకి విస్తృతంగా వెళ్లవచ్చు. అయితే వారు దానికి ఎలా స్పందించాలో అది నిర్దేశించలేదు. డిజిటల్ ప్రజారంగం ఒక టెలివిజన్ స్టూడియోకు భిన్నమైనది. టీవీ స్టూడియోలో అయితే ఎవరు, ఎప్పుడు మాట్లాడాలో ప్రభుత్వం నిర్ణయించగలదు. డిజిటల్ విశ్వం విషయంలో అటువంటిది కుదరదు. ఈ కారణంగానే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవల్సిన అవసరమున్నది. ప్రజాస్వామిక జవాబుదారీతనం అనేది ఉద్యోగాలు, ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణ, తమ భావి అవకాశాలపై వ్యాకులతల నుంచి వేరుగా ఉండే అంశం కాదని యువ భారతీయులు భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ప్రస్తుత ఆందోళనల పట్ల మోదీ ప్రభుత్వం భిన్న దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. భారత్ అంటే కేవలం గుజరాత్ మాత్రమే కాదు కదా. గుజరాత్ నమూనా పూర్తిగా ఒక అత్యంత కేంద్రీకృత రాజకీయ నాయకత్వం ప్రాతిపదికన రూపొందింది. ప్రభావశీల నాయకుడు దానికి కీలకం. ఆయన నేతృత్వంలోని ప్రాబల్య పార్టీ రాజకీయ కథనాలను ప్రభావితం చేస్తోంది. అయితే భారతదేశ వైశాల్యమూ, వైవిధ్యమూ, ప్రజాస్వామిక సంస్థలు మరింత సర్దుబాటు దృక్పథంతో కూడిన నాయకత్వ శైలిని డిమాండ్ చేస్తున్నాయి.

ఈ వాస్తవాన్ని అంగీకరించాలి. అంగీకరించడమంటే ప్రతి నిరసన బృందమూ చేసే ప్రతి డిమాండ్‌ను విధిగా ఆమోదించాలని కాదు. శాంతి భద్రతలను కాపాడటమనేది ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యత. నిరసనకారులు హింసాకాండకు పాల్పడినట్టు గట్టి సాక్ష్యాధారాలు ఉన్నప్పుడు అందుకు వారిపై చర్య తీసుకోవల్సిందే. అయితే చట్టాన్ని అమలుపరచడం, భిన్నాభిప్రాయాన్ని ముప్పుగా పరిగణించడం మధ్య మౌలిక తేడా ఉన్నది. ఆందోళనకారులతో చర్చించడం వారి షరతులకు లోబడడం ఎంత మాత్రం కాదు. విమర్శకుల వాదనలను వినేందుకు సుముఖత చూపడం వల్ల అధికారం తగ్గదు. అది అధికారాన్ని మరింత విశ్వసనీయం చేస్తుంది.

ఎడిటర్ చైతన్య

ఖేత్ బచావో అభియాన్'పై కేంద్ర మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కూడా ఈ ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని 22 అక్టోబర్ నుండి 30 నవంబర్ వరకు నిర్వహిస్తామని, దీనికి గాను అఖిల భారత వ్యవసాయ సంస్థలు, విశ్వ విద్యాలయాల సిబ్బంది సహకారంతో వీటిని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలోని 315 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొంటున్నాయని మంత్రి తెలిపారు. పంటల పరిస్థితిని అంచనా వేయడం, అందుబాటులో ఉన్న నీటిని సంరక్షించడం, పంటలు కోతకు వచ్చే వరకు వాటిని కాపాడేందుకు అవసరమైన సాగునీరు, విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సూక్ష్మ సేద్యానికి, మధ్యంతర కాలంలో సాగు చేసే పంటలకు అవసరమైన విత్తనాల కోసం ప్రత్యేకంగా అదనపు బడ్జెట్ కేటాయించాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వాతావరణ పరిస్థితుల వల్ల రైతులకు ఎదురయ్యే నష్టాలను తగ్గించేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.

ఎరువుల ధరలు, సబ్సిడీల అంశాన్ని ప్రస్తావిస్తూ యూరియాపై అధిక సబ్సిడీ కారణంగా ఇతర ఎరువులతో పోలిస్తే దాని ధర తక్కువగా ఉందని, దీనివల్ల యూరియా అధిక వినియోగం పెరిగి నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని మంత్రి తెలిపారు. రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించి, ఎరువుల సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు.

రైతులు పంటల మార్పిడికి ముందుకు రావాలంటే పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై కొనుగోలు భరోసా కల్పించడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. మొక్కజొన్న, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు సహా అన్ని ప్రధాన పంటలను కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై 100 శాతం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ధరల మద్దతు పథకం (ఖూూ) కింద ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. వీబీ --జీ రామ్ జీ పథకం కింద నిధుల కేటాయింపును పెంచడంతో పాటు వ్యవసాయానికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం, నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులను ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు కేవలం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే సరిపోదని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు పండించిన పంటలకు మార్కెట్‌లో కొనుగోలు భరోసా కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులు గెలవాల్సిందే: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సోషల్ రీ ఇంజినీరింగ్ ద్వారా అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించామన్నారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలు మిత్రధర్మం పాటిస్తూ కలుపుకొని వెళ్లాలని సూచించారు. తెదేపా నుంచి పోటీ చేసే 11 మేయర్ స్థానాలను 11 సామాజిక వర్గాలకు కేటాయించామన్నారు. 2024 ఎన్నికల ఫలితాలకు మించిన స్థాయిలో ఓట్ల శాతం పెరగాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫలితాలు సాధించాల్సిందేనని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలవాల్సిందేనన్నారు.

" ప్రజాభిప్రాయం, కేడర్ అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపిక చేపట్టాం. పలు చోట్ల సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వైకాపా వ్యవహరిస్తోంది. గొడ్డలి పార్టీ చర్యలను గమనిస్తూ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలి. ఆ పార్టీ కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

రేవంత్ రెడ్డి నీటిని విడిచిపెడితే.. చంద్రబాబు ఒడిసిపట్టారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

"అత్యంత ముఖ్యమైన నీళ్ల విషయంలో నిర్లక్ష్యం ఎందుకు? దేవాదులలో 10 మోటార్లు ఉన్నా.. మూడు మాత్రమే ఆన్ చేశారు. 10 మోటార్లు నడిస్తే వరంగల్ జిల్లాకు కరవు వచ్చేది కాదు. ఏపీలో క్రాప్ హాలీడే లేదు.. కరవు లేదు. దేవాదుల మోటార్లు నడపకే.. నీళ్లు కిందకు పోయాయి. ఏపీలో కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్లి జలహారతులు పడుతున్నారు. రేవంత్ రెడ్డి నీటిని విడిచిపెడితే.. చంద్రబాబు ఒడిసిపట్టారు. ఎల్‌నినోపై హెచ్చరికలు చేస్తున్నా.. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. కన్నెపల్లి మోటార్లు నడపమంటే.. కాలయాపన చేశారు. రాజకీయాల కోసం మోటార్లు నడపకుండా.. లేని కరవును మనపై రుద్దారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

మూడు దశల్లో సమగ్ర భూసర్వే

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో భూ సమస్యలు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయించి, భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 285 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూ యజమానుల నుంచి అభ్యంతరాల స్వీకరణకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఉన్న 411 రోవర్లకు అదనంగా మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని పేర్కొన్నారు. భూ సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి సంతృప్తే ప్రాధాన్యంగా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భూ సమస్యలు లేని తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం సమగ్ర రీసర్వేకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ అధికారులతో భూ సర్వే పురోగతిపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలకు గానూ తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాలలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి, నక్షాలు అందుబాటులో లేని గ్రామాలను కూడా కలుపుకొని మొత్తం 2,720 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 285 గ్రామాల్లో సర్వే పూర్తయిందని వెల్లడించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది అతని జీవనాధారమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంతో పాటు తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపడంలో సమగ్ర రీసర్వే కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన

సీఆర్పీఎఫ్ జవాన్ల పదోన్నతులకు కీలక ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి

సీఆర్పీఎఫ్ జవాన్లకు పదోన్నతుల జాప్యాన్ని నివారించేందుకు కీలక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. 30 ఏళ్ల కిందట రద్దు చేసిన లాన్స్ నాయక్ , నాయక్ హోదాలను తిరిగి ప్రవేశపెట్టాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నారు. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకోవాలని సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం దేశవ్యాప్తంగా ఉన్న విభాగాలను ఆదేశించింది. రెండు రోజుల్లో సైనిక్ సమ్మేళనాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని సూచించింది.

1997లో కేంద్ర హోంశాఖ ఆదేశాలతో లాన్స్ నాయక్, నాయక్ హోదాలను రద్దు చేసి, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. ఆర్మీలో మాత్రం అవి కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం 3.25 లక్షల మంది సిబ్బంది ఉన్న సీఆర్పీఎఫ్‌లో కానిస్టేబుళ్లకు తొలి పదోన్నతి వచ్చేందుకు సగటున 22-25 ఏళ్లు పడుతోంది. కొత్త హోదాలు అమల్లోకి వస్తే హెడ్ కానిస్టేబుల్ స్థాయికి చేరకముందే మరో రెండు పదోన్నతులు రానున్నాయి.

ఆర్మీలో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న అగ్నివీరుల (ూస్త్రఅఱజవతీం) తొలి బ్యాచ్ ఈ ఏడాది చివరిలో పదవీ విరమణ చేయనుంది. వీరు కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లో చేరేందుకు అర్హులు. అయితే నిర్దిష్ట గడువులో పదోన్నతులు కల్పిస్తేనే ఈ ప్రతిపాదనతో ప్రయోజనం ఉంటుందని మాజీ పారామిలటరీ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి రణ్‌బీర్ సింగ్ తెలిపారు. కొత్త హోదాల వల్ల బెటాలియన్ క్రమశిక్షణ, విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఓ సీనియర్ కమాండెంట్ (జర్రాళీ ఎశీఎఱుఅఱుత్) సూచించారు.

శిశువుల ఆహార ఉత్పత్తుల్లో ఆ రెండు కలపొద్దు

మొదటిపేజీ తరువాయి

ఆరు నెలల వరకు వయసున్న శిశువులకు సంబంధించిన ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లను కలపడాన్ని నిషేధించాలని 'భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ' ప్రతిపాదనలు చేసింది. ఈ మేరకు 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్స్ ఫర్ ఇన్‌ఫాంట్ న్యూట్రిషన్) రెగ్యులేషన్స్, 2020'కు సవరణ ముసాయిదాను ప్రచురించింది. పసితనంలోనే అదనపు చక్కెరలు తీసుకోవడాన్ని తగ్గించడం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పోషకాహార భద్రతను బలోపేతం చేయడమే ఈ ప్రతిపాదనల లక్ష్యమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ తెలిపింది.

"బిడ్డ ఎదుగుదలకు మొదటి ఆరు నెలలు ఎంతో కీలకం. ఈ వయసు వారికి అవసరమైన పోషకాలు అందించేలా.. సంబంధిత ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లను కలపకుండా చూసేలా ఈ ప్రతిపాదనలను రూపొందించారు. మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే ప్రభుత్వ సిఫార్సులను ప్రోత్సహించేందుకూ ఈ చర్యలు తోడ్పడతాయి. బాల్యంలోనే ఊబకాయం, సంబంధిత ఆరోగ్య సవాళ్లను అరికట్టడం కూడా ఈ ప్రతిపాదనల ఉద్దేశం" అని సంబంధిత శాఖ తెలిపింది. ముసాయిదా ప్రతిపాదనలపై 60 రోజుల్లోపు అభ్యంతరాలను, సూచనలను సమర్పించవచ్చని పేర్కొంది.

లియర్‌జెట్ క్రాష్.. పైలట్‌దే తప్పిదం

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది ప్రారంభంలో ఓ విమాన ప్రమాదంలో మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ప్రమాదానికి గురైన విమానం వీఎస్ఆర్ సంస్థకు చెందిన లియర్ జెట్-45 . ఈ మోడల్‌కే చెందిన లియర్‌జెట్ 2023లో కూడా క్రాష్‌ల్యాండ్ అయింది. భారీ వర్షం కారణంగా విశాఖపట్నం నుంచి ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న విమానం ముంబయి విమానాశ్రయంలో కుప్పకూలి (వీబఎఱుఅఱ యివ్ ఎశీుంఱష్ట్ర) రెండు ముక్కలైంది. ఇందులోని వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ూూ×దీ) తాజాగా పలు కీలక విషయాలు వెల్లడించింది.

ప్రతికూల వాతావరణం ఉన్న సమయంలో పరిస్థితులను ఎలా అంచనా వేయాలి?, ఏ విధంగా ల్యాండ్ చేయాలనే విషయాలపై పైలట్, ఇతర ఫ్లైట్ సిబ్బందికి సరైన శిక్షణ లేదని పేర్కొంది. పైలట్లు ప్రామాణిక కార్యాచరణ విధానాలను (ూూాలు) పాటించకపోవడం, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించడం వల్లే కూలిపోయినట్లు తెలిపింది.

ప్రజా చైతన్యానికి యువ దర్శకులు కదలాలి

మొదటిపేజీ తరువాయి

యువ ఫిలిం మేకర్లు తమ సృజనాత్మకతతో సమాజాన్ని ఆలోచింపజేసే లఘు చిత్రాలను రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభం వంటి సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. బతుకమ్మ పండుగలో రంగురంగుల పూలు ఎలా విరబూస్తాయో, యువ ఫిలిం మేకర్ల జీవితాలు కూడా విజయాలతో అలా వికసించాలని ఆకాంక్షించారు. యువ దర్శకులు మంచి కథలతో ముందుకు వచ్చి, వినోదంతో పాటు సమాజానికి మేలు చేసే చిత్రాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితం చేయకుండా, భారతీయ సినిమాకు ప్రధాన కూడలిగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతలోని సినీ ప్రతిభను ప్రోత్సహిస్తూ, జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను ప్రముఖ సినీ గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్ ఛాలెంజ్ అవార్డ్స్--2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి విక్రమార్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మకు ప్రతిరూపమని అన్నారు. వివిధ రంగులు, సువాసనలతో కూడిన పూలు ఒకచోట చేరినట్లుగా సమాజంలోని భిన్న వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేడుక బతుకమ్మ అని పేర్కొన్నారు. అందుకే ఈ పండుగ సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులకు తగిన అవకాశాలు లేవనే అభిప్రాయం గతంలో ఉండేదని భట్టి విక్రమార్క అన్నారు. అయ

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 18, 2026

సింగరేణి భవిష్యత్తుకు మన శ్రమే పునాది

కార్మిక సంక్షేమం, సంస్థ విస్తరణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
సింగరేణీయులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షల లేఖ

హైదరాబాద్ అక్టోబరు 17, జన తెలంగాణ

బతుకమ్మ, దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త గనుల సాధన, థర్మల్, సోలార్ రంగంలో బహుముఖ విస్తరణకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క తెలిపారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో పోటీని ఎదుర్కొంటూ సంస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భూగర్భ, ఉపరితల గనుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ కార్మికులు వెలికితీసే బొగ్గు తెలంగాణ విద్యుత్ అవసరాలకు, రాష్ట్ర అభివృద్ధికి చోదక శక్తి అని అన్నారు. ఎల్ నినో ప్రభావం వంటి వాతావరణ సవాళ్ల వేళ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా నిరంతరంగా జరిగేలా మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

మారుతున్న బొగ్గు మార్కెట్‌లో ఇతర సంస్థలతో పోటీపడాలంటే నాణ్యమైన బొగ్గును సరసమైన ధరకు అందించడం, ఉత్పాదకత పెంచడం, అనవసర ఖర్చులను తగ్గించడం అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని, యంత్రాలను పూర్తి పని గంటలు సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో



భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని, ప్రతి కార్మికుడు క్షేమంగా ఇంటికి చేరడమే తొలి విజయమని స్పష్టం చేశారు.

137 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని భావితరాలకు మరింత బలంగా అందించేందుకు కొత్త గనుల సాధనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గనికి అవసరమైన అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించామని, తాడిచెర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు పొందామని చెప్పారు. మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 డిప్ సైడ్ బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకున్నామని, సత్తుపల్లి-3, కోయగూడెం-3 బ్లాక్‌లను తిరిగి సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని వివరించారు. బొగ్గుతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, బంగారం, రాగి, ఇతర కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థను విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

కార్మికుల సంక్షేమానికి చర్యలు

కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఇటీవల నిర్వహించిన సమీక్షలో పలు ఆదేశాలు ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని, మారు పేర్లకు సంబంధించిన సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు. సింగరేణి భూముల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్త నివాసాల నిర్మాణం, కార్మిక కాలనీల అభివృద్ధి, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, క్యాథ్ ల్యాబ్ సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినట్లు వివరించారు. ఆరు నెలలకొకసారి సేఫ్టీ కిట్లు పంపిణీ చేయాలని, పెర్క్స్, అలవెన్సులపై ఆదాయపు పన్నుకు సంబంధించిన కార్మికుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం, అంటే సుమారు రూ.596 కోట్లను కార్మికులకు లాభాల వాటా బోనస్‌గా పంపిణీ చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి రెగ్యులర్ ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందిందని, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లించినట్లు చెప్పారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా అందించడం వారి కృషికి ఇచ్చే గుర్తింపని అన్నారు.

"సింగరేణి విస్తరణకు అవసరమైన చొరవ తీసుకోవడం మా బాధ్యత. సంస్థను శ్రమతో, ఐక్యతతో అత్యుత్తమంగా తీర్చిదిద్దడం మీ వంతు. ఈ సంస్థను మన పూర్వీకులు కష్టపడి నిర్మించారు. దాన్ని కాపాడి, మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కార్వాన్ నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి: సీఎండీ జితేష్ వి. పాటిల్

హైదరాబాద్ । అక్టోబర్ 17, జన తెలంగాణ

కార్వాన్ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలని ు+ూ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో కార్వాన్ ఎమ్మెల్యే శ్రీ కౌసర్ మొహియుద్దీన్‌తో సమావేశమైన సీఎండీ, నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలు, కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం టప్పాచబుత్రా క్రాస్ రోడ్స్, తల్లగడ్డ, కార్వాన్, మహబూబ్ కాలనీ, దత్తాత్రేయ సెక్షన్ల పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.

టప్పాచబుత్రా క్రాస్ రోడ్స్ పరిధిలోని తల్లగడ్డ ప్రాంతంలో తక్కువ సామర్థ్యం గల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (ణు=ం) స్థానంలో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను పరిశీలించాలని సూచించారు. కార్వాన్, దత్తాత్రేయ సెక్షన్ల పరిధిలో తుప్పుపట్టిన, శిథిలావస్థలో ఉన్న ఎల్‌టీ విద్యుత్ స్తంభాలను రెండు నెలల్లోగా మార్చి, వాటి స్థానంలో పీఎస్‌సీ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహబూబ్ కాలనీలోని పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

సుమారు 140 ఇళ్లపై నుంచి వెళ్తున్న 33 కేవీ ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్‌ను మార్చే అంశాన్ని పరిశీలించి, రానున్న భూగర్భ కేబులింగ్ పనుల పరిధిలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎండీ సూచించారు. అలాగే తల్లగడ్డలోని రిలయన్స్ హైటెక్ స్కూల్ ఎదురుగా, అన్నపూర్ణ ఐటీఐ సమీపంలో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించాలని, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు వాటిని పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం చేయరాదని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ వినియోగదారుల సమస్యలకు తక్షణమే స్పందించాలని సీఎండీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, చీఫ్ ఇంజనీర్ (మెట్రోజోన్) కరుణాకర్ బాబు, చీఫ్ ఇంజనీర్ (హైదరాబాద్ సౌత్) శ్రీనివాసు, సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

దసరా పండుగకు ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి - మంత్రి పొన్నం ప్రభాకర్

దసరా రద్దీకి అనుగుణంగా 7 వేల ప్రత్యేక బస్సుల నిర్వహణ
బతుకమ్మ, దసరా నేపథ్యంలో మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలి
క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి
తిరుగు ప్రయాణంలోనూ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

పండుగల నేపథ్యంలో ఆర్టీసీ చేపట్టిన ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై మంత్రి ఎప్పటికప్పుడు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, రీజినల్ మేనేజర్లు (ఆర్ఎంలు), ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.

బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఈ మూడు రోజులు బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. ఏయే మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందో ఎప్పటికప్పుడు గుర్తించి, ఆయా రూట్లలో అదనపు బస్సులను నడిపేలా ఆపరేషన్స్ నిర్వహించాలని ఆదేశించారు.

దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక బస్సుల నిర్వహణ చేపట్టామని, ఇప్పటివరకు బస్సుల నిర్వహణ విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.

ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్‌స్టేషన్లలో ఆర్టీసీ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులకు బస్సుల లభ్యత, రాకపోకల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

బస్‌స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించాలని, రద్దీ నియంత్రణలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

దసరా పండుగ ముగిసిన అనంతరం ప్రయాణికులు ఒకేసారి తిరుగు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున, ఆ రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితులు రాకుండా అవసరమైన రూట్లలో అదనపు బస్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్టీసీ ఎండీ నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు అందరూ అప్రమత్తంగా ఉండి, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలని మంత్రి స్పష్టం చేశారు.

పండుగల సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకునేందుకు సొంత ఊళ్లకు వెళు్తన్న నేపథ్యంలో, వారి ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆర్టీసీ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: అక్టోబర్ 17 జన తెలంగాణ

పూలను దైవంగా భావించి పూజించే ఏకైక సంస్కృతి తెలంగాణ సొంతమని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి,సంస్కృతి వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ మన అస్తిత్వానికి,మన తెలంగాణ జీవనశైలికి నిలువుటద్దం లాంటిదని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పండుగలు ఉన్నప్పటికీ,రంగు రంగుల పూలను పేర్చి, గౌరమ్మను కొలిచే ఈ అద్భుతమైన వేడుక మన నేల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు.పూలను బతుకమ్మ రూపంలో పూజించడం ద్వారా మన పూర్వీకులు ప్రకృతితో మమేకమైన జీవన విధానాన్ని మనకు అందించారని,ఈ సాంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లుతూ అంగరంగవైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

హైదరాబాద్ నగరంలో అక్రమ సైరన్లు, మల్టీ టోన్ హారన్లపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు -- 304 కేసులు నమోదు

నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 1,000/- జరిమానా విధింపు: జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్, ఐపిఎస్

హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

హైదరాబాద్ నగర వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలపై నిబంధనలకు విరుద్ధంగా అమర్చుకున్న అనధికారిక సైరన్లు, మల్టీ టోన్ హారన్ల (వీబశ్రీఱ్-శీఅవ ష్ట్రశీతీఅం) పై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు (ూజూవఎఱుశ్రీ జుఅటశీతీఎవఎవఱ్ ణతీఱఙవ) నిర్వహించారు. అక్టోబర్ 12, 2026 నుండి చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మోటారు వాహనాల చట్టం (వీఎ ూఱ్) నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మొత్తం 304 కేసులు నమోదు చేశారు. వీటిలో అక్రమ సైరన్లకు సంబంధించి 182 కేసులు, మల్టీ టోన్ హారన్లకు సంబంధించి 122 కేసులు నమోదయ్యాయి.

సిఎంవిఆర్ (జవీఎ=) రూల్ 119 (2) - 1999 ప్రకారం అత్యవసర సేవలకు ఉపయోగించే ప్రామాణిక వాహనాలకు (జుఎవతీస్త్రవఅఎఎ ఎవష్ట్రఱఎశ్రీవం) తప్ప సాధారణ ప్రైవేట్ లేదా ఇతర వాహనాలపై ఎయిర్ హారన్లు, సైరన్లు (మల్టీ టోన్ హారన్లు) వాడటం పూర్తిగా నిషేధం. అలాగే మోటారు వాహనాల చట్టం 1988 - సెక్షన్ 190 (2) ప్రకారం రోడ్డు భద్రత, శబ్ద కాలుష్య నియంత్రణ ప్రమాణాలను ఉల్లంఘిస్తూ ప్రజా ప్రదేశాలలో వాహనాలు నడిపినా లేదా నడిపించేందుకు అనుమతించినా నేరం. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు రూ. 1,000/- జరిమానా విధించడం జరుగుతుంది.

ఇలాంటి ఉల్లంఘనలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జీరో టాలరెన్స్(సహించేది లేదు) విధానాన్ని అవలంబిస్తోంది. అనధికారిక సైరన్లు, మల్టీ టోన్ హారన్ల వల్ల తీవ్ర శబ్ద కాలుష్యంతో పాటు ట్రాఫిక్ క్రమశిక్షణ దెబ్బతింటుంది. అంతేకాకుండా సాధారణ వాహనదారులు సదరు ప్రైవేట్ వాహనాలను అత్యవసర వాహనాలుగా పొరబడి ఆందోళనకు గురయ్యే అవకాశం ఉంది. దీనివల్ల నిజమైన అంబులెన్సులు, ఫైర్ ఇంజన్ల రాకపోకలకు తీవ్ర విఘాతం కలిగి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతాయి.

హైదరాబాద్ నగరంలో సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన ప్రయాణ వాతావరణాన్ని కల్పించేందుకు, మోటారు వాహనాల చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసేందుకు రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి ప్రత్యేక దాడులు క్రమం తప్పకుండా కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. నగరంలోని వాహనదారులు, డ్రైవర్లు మోటారు వాహనాల చట్ట నిబంధనలకు లోబడి నడుచుకోవాలని, అనధికారిక సైరన్లు, మల్టీ టోన్ హారన్లను అమర్చుకోవడం లేదా ఉపయోగించడం వెంటనే స్వచ్ఛందంగా మానుకోవాలని, హైదరాబాద్ రోడ్లను సురక్షితంగా, ప్రశాంతంగా ఉంచడంలో పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విజ్ఞప్తి చేస్తోంది.

నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు -- ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్

కూకట్పల్లి అక్టోబర్ 17 జన తెలంగాణ



బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్ సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న గారితో పాటు లిటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి: మంత్రి జూపల్లి

అభివృద్ధి, సంక్షేమమే ప్రచారాస్త్రాలు
ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్‌ది అసత్య ప్రచారం
ఆరోపణలను తిప్పికొట్టాలి.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హైదరాబాద్ అక్టోబర్ 17: జన తెలంగాణ

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, పాలమూరు--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

సామ రామ్మోహన్‌రెడ్డి నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్త అని, పార్టీ బలోపేతానికి ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆయన విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని జూపల్లి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు కోరాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. ప్రతిపక్ష ఆరోపణలను ఎక్కడికక్కడ వాస్తవాలతో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పార్టీ విజయాలు సాధించిందని జూపల్లి పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులే ఎన్నికల్లో పార్టీకి ప్రధాన బలమని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని పట్టభద్రులకు వివరించి, అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 18, 2026

గోదావరి కావేరీ లింకు పేరుతో తెలంగాణపై పెద్ద కుట్ర

తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

నవంబర్ 3న ఢిల్లీలో చీఔణా మీటింగ్ జరగబోతున్నది. ఎజెండా కూడా విడుదలైంది. గోదావరి కావేరీ లింకును ఈ ఎజెండాలో చేర్చుతూ అన్ని రాష్ట్రాలకు పంపారనీ అన్నారు

గోదావరి కావేరీ లింకు పేరుతో తెలంగాణపై పెద్ద కుట్ర జరగుతున్నది. తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాస్తున్నారనీ తెలిపారు

అడ్డుకోవాల్సిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రకు మద్దతు పలుకుతూ చారిత్రక ద్రోహానికి పాల్పడుతున్నడు.

చంద్రబాబు గారు అక్టోబర్ 7, 2026 నాడు గోదావరి కావేరీ లింకును పోలవరం నుంచి చేపట్టాలని, ఎజెండాలో చేర్చాలని లేఖ రాసారనీ

లేఖ రాయగానే ఎజెండాలో పొందుపర్చడం, నవంబర్ 3న మీటింగ్ పెట్టడం జరుగుతున్నది.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం కుక్కిన పేనుల్లా పడి ఉన్న తెలంగాణ ద్రోహులంతా ఇవాళ మళ్ళా నిద్రలేచారను అన్నారు

పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో గోదావరి జలాలను అక్రమంగా ఆంధ్రకు తరలించేందుకు విష కూటమిలా తయారయ్యారు.

తెలంగాణలో రేవంత్ సర్కార్ ఏర్పడిన మరుక్షణం నుంచే, ఏపి సిఎం చంద్రబాబు గోదావరీ జలాల దోపిడీ మొదలు పెట్టిండు.

కోవర్టు రేవంతు తెలంగాణ నీటి హక్కులు నిండా ముంచుతున్నడనీ

గోదావరి జలాలను కొల్లగొట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తూనే ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మొద్దు నిద్రలో ఉంటే, ఆ ఎత్తులను బిఆర్ఎస్ చిత్తు చేస్తూ వస్తున్నది.

గోదావరిలో 200 టీఎంసీలు తీసుకుపోయేందుకు తొలుత పోలవరం-బనకచర్లను తెరమీదికి తీసుకొచ్చారు. ఆ తర్వాత నల్లమలసాగర్‌గా పేరు మార్చారు.

ఇప్పుడు కేంద్రంతో ఒప్పించి దానిని గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట బనకచర్లకు మార్గం సుగమం చేసుకునేందుకు సిద్ధమయ్యారనీ పేర్కొన్నారు

చంద్రబాబు ఇప్పుడు గోదావరి కావేరి ముసుగులో మూడో ప్రతిపాదనకు తీసుకువచ్చారు.

నేరుగా పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జున సాగర్ సోమశిల ద్వారా కావేరికి నీళ్లు తరలించే ప్లాన్ చేసిండన్నారు

గోదావరి బనకచర్ల, గోదావరి నల్లమల సాగర్ ఫెయిల్ కావడంతో మొత్తం తెలంగాణ నదీ జలాలను కబలించే కుట్ర

అడ్డుకోవాల్సిన రేవంత్ రెడ్డి పూర్తిగా దాసోహం చేస్తున్నడనీ

పోలవరం నుంచి కావేరికి నేరుగా కలిపి అనుసంధానంలో తెలంగాణ లేకుండా చేసారనీ

కేసీఆర్ గారు హెచ్చరించినట్టు.. 'కత్తి పరాయి వాడిదే కానీ..పొడిచే చెయ్యి' మనోడిదే!

ఆ 'చెయ్యి' తెలంగాణ నోట్లో మట్టికొడుతున్నది.

ఆ చెయ్యి.. మన ఎవుసం కూలగొట్టి, పరాయి పల్లకీ మోస్తున్నది.

తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి తాకట్టు పెడుతున్నది.

గురుదక్షిణ అని నువ్వు అనుకుంటున్నవు, కానీ ఇది అంతకు మించిన జాతి ద్రోహం.

నువ్వు చేస్తున్న జల ద్రోహానికి భవిష్యత్ తరాలు కూడా నిన్ను క్షమించవు రేవంత్ రెడ్డి. అని

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మేం అనేక సార్లు హెచ్చరించినం..

చంద్రబాబుతో జాగ్రత్తగా ఉండాలని చెప్పినం.

మా గురువు మా గురువు అంటూ గోదావరి జలాలను వదలిపెట్టిండనీ

ఇప్పుడేమైంది అసలుకే ఎసరు వచ్చింది.

ఈ రేవంత్ రెడ్డి.. ఇన్నాళ్లూ మనకు నీళ్లు ఉన్నా.. నీటి హక్కులు ఉన్నా వినియోగించలేదు.

ఇప్పుడు ఏకంగా నీటి హక్కులే లేకుండా చేస్తున్నడు.

ఇప్పటికే రిజర్వాయర్లలో నీటి నిల్వ లేదు, పంట పోలాలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. అని

ఎల్ ని నో ఎఫెక్ట్ ఉంటుందని 9 నెలల నుంచి మొత్తుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు.

ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైన రేవంత్ రెడ్డి నేడు ఎల్ ని నో పేరు చెప్పి చేతులెత్తేసిండు.

రైతులు, ప్రజలను మీ సావు మీరు సావండి అంటున్నడు.

ఇంక ఈ మొనగాడు మొన్న ఏమన్నడు.. 'ఏదైనా కొనగలం కానీ నీళ్లను కొనలేం అంటున్నడు'.

మరి అంతటి ప్రాధాన్యం గల నీళ్ల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నవు రేవంత్ రెడ్డి. అని ఆరోపించారు

ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మొదటి నుంచి చెబుతున్నాం

చనిపోయిన పెద్ది సుదర్శన్ రెడ్డి పోరాడారనీ గుర్తు చేశారు

దేవాదులలో నీళ్లు వస్తున్నయి. పది మోటార్లు నడవాల్సిన చోట మూడే ఎందుకు నడుపుతున్నావు అని నిలదీసినం.

తెలంగాణ భవన్ లో మాట్లాడినం, వరంగల్ జిల్లాలో మాట్లాడినం. అని

ఈరోజు పైసలు పెట్టి ఏదైనా కొనొచ్చు, నీళ్లు కొనలేం అంటున్నడనీ

దేవాదులలో పదికి పది మోటార్లు ఎందుకు నడపలేదు

ఈరోజు వరంగల్ లో కరువు వచ్చేది కాదు కదా

నువ్వు వదిలి పెడితే చంద్రబాబు ఒడిసి పట్టిండు, ఏపీలో కరువు లేదు

తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఏపీలో నమోదైంది. కానీ అక్కడ క్రాప్ హాలిడే లేదు, ఇక్కడ మాత్రం పంటలు వేయొద్దు అంటున్నవనీ అన్నారు

దేవాదులలో 10 మోటార్లు నడిపితే చెరువులు, చెక్ డ్యాంలు, రిజర్వాయర్లు నిండేవి కరువు ఉండేది కాదు

శ్రీశైలంలో నిల్వ నీళ్లు ఉన్నా లిఫ్ట్ చేయలేదు.

5 మోటార్లు ఉన్న కల్వకుర్తిలో 3 మోటార్లు 7,8 గంటలు నడిపావు

నువ్వు వదిలిపెడితే చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు తీసుకువెళ్లాడు

ఏపీలో జలహారతి, తెలంగాణలో కన్నీళ్ల హారతి

పాలమూరుకు, తెలంగాణకు కాలం తెచ్చిన కరువు కాదు, రేవంత్ తెచ్చిన కరువు అని

కన్నెపల్లిలో మోటార్లు నడపాలని డిమాండ్ చేస్తే నడపలేదు

ఎన్డీఎస్ఏ పేరు చెప్పి కాలయాపన చేసినవు

నీళ్లు లిఫ్ట్ చేయడం రాష్ట్ర నిర్ణయం మాకు సంబంధం లేదు అని హైకోర్టులో ఎన్డీఎస్ఏ అఫిడవిట్ వేసి చెంప చెల్లుమనేలా చెప్పింది.

సిడబ్లుపిఆర్ఎస్ తన నివేదికలో అన్నారం, సుందిళ్ల అద్భుతంగా ఉన్నాయని చెప్పాయి.

కన్నెపల్లిలో కట్క ఒత్తితే నీళ్లు లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా, బారాణ తెలంగాణకు, హైదరాబాద్ కు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా రాజకీయాలు చేస్తూ లేని కరువు తెచ్చినవు రేవంత్ రెడ్డి. అని తెలిపారు

దేవాదుల, కన్నెపల్లి, కల్వకుర్తిలో 24 గంటల పాటు ఎందుకు మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తలేదు.

పంపుల వద్దకు అఖిలపక్షం తీసుకుపోదాం పదా? నీ ఫెయిల్యూర్ చూపిస్తా? ఎన్ని గంటలు నడిపినవు? ఎన్ని ఎత్తినవు తెలుస్తుందనీ

కల్వకుర్తిలో 35 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉంటే 13 టీఎంసీలు నడిపినవు మిగిలిన నీళ్లు ఏపీకి దారాదత్తం చేసినవు

నేను రుజువు చేయడానికి రెడీగా ఉన్నా పోదాం పదా



అని

నువ్వు చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేవు రేవంత్ రెడ్డి

గోదావరి జలాలను తరలించుకుపోయే లింకు విషయంలో చంద్రబాబు లేఖల మీద లేఖలు రాస్తున్నడు.

ఢిల్లీలో మీటింగులు అటెండ్ అవుతున్నడు.

నువ్వేం చేస్తున్నవు, రాతి బొమ్మ లెక్క నిలబడి చూస్తున్నవు.

మన్ను తిన్న పాము లెక్క కదులవు మెదులవనీ మండిపడ్డారు

ఈనెల 7న చంద్రబాబు పాటిల్ కు లేఖ రాసిండు.

చంద్రబాబు రాసిన లేఖ గోదావరిలో తెలంగాణ హక్కులకు మరణశాసనం.

నదుల అనుసంధానం పేరిట మన రాష్ట్రానికి జరుగుతున్న దుర్మార్గానికి అధికారిక దస్తం. అని పేర్కొన్నారు

లేఖ మూడో పాయింట్: "గోదావరి--కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టుకు నీటిని మళ్లించే వనరుగా ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ ను గతంలో చీఔణా ప్రతిపాదించింది.. ఈ ప్రతిపాదన ప్రకారం నీటిని డైవర్ట్ చేస్తే, ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర నష్టం. ఎలాంటి లాభం లేదు. పోలవరం, ఇతర ప్రాజెక్టుల నీటి వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతుంద"ని లేఖలో రాసిండనీ గుర్తు చేశారు

పదేళ్ల క్రితం జరిగిన నిర్ణయాన్ని ఇప్పుడు వ్యతిరేకిస్తారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రతిపాదిస్తే ఇది సాధ్యం అయ్యింది.

ఏ రాష్ట్రానికి ఎంత నీళ్లు అనేది ఆరోజు జరిగిన మీటింగ్ లో నిర్ణయించారు

గోదావరి పరివాహక ప్రాంతాలకు ఆ మెమరాండం కూడా పంపడం జరిగింది.

తెలంగాణ నుంచి తీసుకుపోవాలని అన్ని రాష్ట్రాలు ఒప్పుకున్నయి.

ఇచ్చంపల్లి నుంచి తీసుకుపోయేందుకు.. 10.06.2024 నాడు జరిగిన మీటింగ్ లో మధ్యప్రదేశ్, 11.06.2024 మీటింగ్ లో తమిళనాడు,. 03.09,2026 నాడు కర్ణాటక, పుదుచ్చేరిలు ఒప్పుకున్నాయి.

కానీ చంద్రబాబు మాత్రం తెలంగాణకు ప్రయోజనం వద్దు అంటున్నడనీ అన్నారు

లేఖలో ఆరో పాయింట్: చంద్రబాబు ఇంకేం అంటడు. గోదావరి నుంచి తరలించిన నీటిని నేరుగా నాగార్జున సాగర్ రిజర్వాయర్ లోకి వదలడానికి బదులుగా, బొల్లపల్లి రిజర్వాయర్ ను వినియోగించాలని అంటడు. 150 టీఎంసీలు నింపుకుంట అంటడనీ

మరి తెలంగాణ హక్కులు ఏం కావాలి.

సమక్క నుంచి నాగార్జున సాగర్ మీదుగా తీసుకువెళ్తే తెలంగాణకు నీళ్లు వస్తయి, కరువు వస్తే మనం వాడుకోవచ్చు. మనకు నీటి హక్కులు ఉంటయి. అని

ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా నదుల అనుసంధానం జరగాలని కేంద్రం ఒప్పుకున్నది, సరిహద్దు రాష్ట్రాలు ఒప్పుకున్నయి.

మేము ముందు నుంచి ఒకటే చెబుతున్నాం.. ఇచ్చంపల్లి కావేరీ లింకు విషయంలో..

మా రాష్ట్రానికి 968టీఎంసీలకు మాకు అనుమతి ఇవ్వాలి, తీసుకుపోయే నీళ్లలో 50శాతం మాకు ఇవ్వాలి, మా నీళ్లు ఒక్క చుక్క ముట్టుకోకుండా ముందుకు వెళ్తే నదుల అనుసంధానంకు ఒప్పుకుంటామని స్పష్టంగా చెప్పినం. అని

ఇప్పుడేం జరుగుతున్నది అసలు ఇచ్చంపల్లి వద్దు, పోలవరం మార్చాలి అంటున్నరు.

నాగార్జున సాగర్ మీదుగా వద్దు బొల్లపల్లి తీసుకుపోతం అంటున్నరనీ

మనకు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి? 139 టీఎంసీలు పెండింగ్ లో ఉన్నయి. వార్దా, సమ్మక్క, మూడో టీఎంసీలు కాంగ్రెస్ చేతగాని తనం వల్ల వాపస్ వచ్చిందనీ పేర్కొన్నారు

ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్ మీదుగా పోతే 2,38,236 ఎకరాలకు నీళ్లు అందుతాయి.

ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగు నీళ్లు వస్తయి. ఇది ఆనాటి కేంద్రం ఎంఓయూలో నే స్పష్టంగా ఉందనీ

ఇప్పుడు ప్రతిపాదన మార్చితే తెలంగాణ పరిశ్రమలకు నీళ్లు, తాగు నీరు, సాగు నీరు పరిస్థితి ఏమిటి?

మొదట ఉండే రాష్ట్రం తెలంగాణ మన వాటా మనకు రాకుండా చేస్తున్నారు.

చంద్రబాబు లేఖ రాసి పది రోజులు అవుతున్నా నీకు సోయి రాదు పెదవి విప్పవు. అని తెలిపారు

అసలు ఇంటర్ లింకింగ్ నుంచి సమ్మక్క సాగర్ ను ఎందుకు తీసేస్తున్నరు.

గతంలో సమ్మక్క సాగర్ కు 45 టీఎంసీ అనుమతి ఇవ్వొద్దు, మా పోలవరంకు నష్టం అవుతుంది అని ఏపీ లేఖ రాసింది. వాళ్లు వెంటనే డీపీఆర్ వాపస్ పంపారనీ గుర్తు చేశారు

లేఖలో గోదావరి కావేరీ లింకు విన్ విన్ సిట్యుయేషన్ అంటున్న చంద్రబాబు

ఏ విధంగా విన్ విన్ సిట్యుయేషన్ అవుతుంది చంద్రబాబు చెబుతారా? రేవంత్ చెబుతారా? కేంద్రం చెబుతుందా

తెలంగాణకు నష్టం చేసే ఈ ప్రతిపాదన ఎలా విన్ విన్ సిట్యుయేషన్ అవుతుంది.

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మొన్న ఏపీకి వచ్చిండనీ

చేయి చేయి కలుపుదాం దక్షాణిదికి మేలు చేసుకుందాం అని మాట్లాడుకున్నరు.

అసలు ఏం జరుగుతుందో తెలుసా రేవంత్ రెడ్డి.

కర్ణాటకను ఒప్పించేందుకు చంద్రబాబు ఆఫర్ ఇచ్చిండు.

మేము కింద గోదావరి నీళ్లు వాడుకుంటం, పైన ఆల్మట్టిలో 16 టీఎంసీలు ఆపుకో.

కానీ పోలవరం లింకుకు ఒప్పుకో అంటున్నడు.

అల్మెడీ పోలవరం డైవర్షన్ లో 21 టీఎంసీలు, ఇప్పుడు 16 టీఎంసీలు అంటే 37 టీఎంసీలు కృష్ణాలో ఆగితే పాలమూరు జిల్లాకు నష్టం.

ఎల్ ని నో నేపథ్యంలో నీళ్ల ప్రాధాన్యం అర్థమైన తర్వాత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనీ అన్నారు

ఎందుకు నోరు మెదపడం లేదు?

ప్రపంచంలో నీళ్ల యుద్దాలు జరుగుతాయి అంటున్నరు. మీరు, నేను శాశ్వతం కాదు, తెలంగాణ శాశ్వతం అని రాష్ట్ర హక్కులను కాలరాసే హక్కు నీకు లేదు రేవంత్ రెడ్డి

జాతీయ ప్రయోజనాలు అంటే ఒక రాష్ట్రానికి మేలు జరగటం కాదు.

ఇచ్చంపల్లి నుంచి లింకు ప్రాజెక్టు వెళ్తే అన్ని రాష్ట్రాలకు ఉపయోగం. అని పేర్కొన్నారు

కానీ కేంద్రం ఏం చేస్తున్నది. చంద్రబాబు ఏం చెబితే అదే చేస్తారా

16 మంది ఎంపీలు ఉండి గడ్డి పీకుతున్నారా.

ఈ ప్రతిపాదన కేంద్రం ఒప్పుకుంటే తెలంగాణ జాతికిశాశ్వతంగా ద్రోహం చేసినట్లే

రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం? మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి. అనీ సృష్టం చేశారు

రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తుంటే, బిజేపీ ఎందుకు స్పందించడం లేదు?

కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ హక్కులను కాపాడే బాధ్యత లేదా?

కేఎల్ రావు గొప్పవారు అని ఏపీ వాళ్లు కీర్తిస్తారు. ఆ కేఎల్ రావు గారే గోదావరి కావేరీ లింకు ఇచ్చంపల్లి మీదుగా తీసుకుపోవాలని చెప్పారు.

వారు చెప్పినా వినరా?

ఏపీ ప్రయోజనాలే దేశ ప్రయోజనాలు అవుతాయా?

చంద్రబాబు ఎంపీలను చేతిలో పెట్టుకొని ఆడిస్తే కేంద్రం ఆడుతుందా?

తెలంగాణ జాతికి మోసం చేస్తాం అంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరఅని చెప్పారు

ఊరుకునే గడ్డ కాదు, ఎలాంటి పోరాటినికైనా సిద్ధం

ఈ ప్రతిపాదనలు వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తున్నాం

చంద్రబాబు గారు ఎందుకు తెలంగాణకు నష్టం చేకూరేలా వ్యవహరిస్తున్నారు

తెలంగాణ నీటి ప్రయోజనాలు ఎందుకు దెబ్బ తీస్తున్నారు.

బాధ్యత లేని వాడు సీఎం అయితే ఎట్లుంటదో తెలంగాణ బెస్ట్ ఉదాహరణ

మాకు ఏపీ, తమిళనాడు మీద ద్వేశం లేదు కానీ మాకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకోం. అని పేర్కొన్నారు

సర్ ప్లస్ వాటర్ ఉందంటున్న చంద్రబాబు గారు. అసలు సర్ ప్లస్ వాటర్ ఎంతుంది, తెలంగాణ వాటా ఎంత అది తేలకుండా వాడుకుంటాం అంటే ఏమన్నట్లు మా తెలంగాణ పరిస్థితి ఏమిటి?

సర్ ప్లస్ వాటర్ మీద ప్రాజెక్టు అనుమతించరు.

అసలు గోదావరి కావేరీ నీళ్లు ఎక్కడివి అంటే.. చత్తీస్ గడ్ వినియోగించని 148 టీఎంసీలు. వీటిని గోదావరి కావేరీ లింకుకు వాడుతం అన్నరు.

ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీలను మళ్లించాలనే లక్ష్యంతో చీఔణా గోదావరి కావేరి లింకు ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది.

ఈ మళ్లించే 148 టీఎంసీల జలాల్లో తెలంగాణకు 43, ఏపీకి 44, తమిళనాడుకు 42.5, పుదుచ్చేరికి 2.5, కర్ణాటక రాష్ట్రానికి 16 టీఎంసీలను పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు

ఈ నీళ్లన్నీ నువ్వే తీసుకుపోతే తెలంగాణ ఏం కావాలి. నేషనల్ ప్రాజెక్టు అంటున్నరు. మాకు నష్టం చేసేది నేషనల్ ప్రాజెక్టు ఎలా అవుతుంది.

కాళేశ్వరం, పాలమూరు నేషనల్ ప్రాజెక్టు అడిగితే మాకు ఇవ్వలేదు.

తెలంగాణకు ఒక్క నేషనల్ ప్రాజెక్టు వద్దా?

కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కోవాలి. రేవంత్ నోరు విప్పాలి.

ఆనాడు ఉద్యమకారులపై రైఫిల్ ఎక్కుపెట్టినోడు... చంద్రబాబుతో కలిసి తెలంగాణ తొలి ప్రభుత్వాన్ని, కూలగొట్టబోతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయినోడు ముఖ్యమంత్రి రేవంతు.

నిజమైన కాంగ్రెస్ నాయకులారా.. తెలంగాణ గడ్డకు పచ్చ కాంగ్రెస్ చేస్తున్న ద్రోహాన్ని ఇప్పటికైనా అడ్డుకోండన్నారు

ఇకనైనా బాబుకు చేసే బానిసత్వం మానుకోవాలనీ, తెలంగాణ హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. అని తెలిపారు

లేదంటే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్ళతో పెకలిస్తాం, బిజేపీకి బుద్ది చెబుతాం అని హెచ్చరిస్తున్నాం.

ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత భారత్ లక్ష్యంగా బైక్ ర్యాలీ

- యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల పై ఉక్కు పాదం: డిజిపి సి. వి.ఆనంద్

- రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభించిన డిజిపి

హైదరాబాద్, అక్టోబరు 17: జన తెలంగాణ

డ్రగ్స్ మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టి, యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డిజిపి సి. వి. ఆనంద్ పేర్కొన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివాస్) సందర్భంగా సిఆర్పిఎఫ్ నోడల్ ఏజెన్సీగా సమన్వయంతో దేశ వ్యాప్తంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన బైక్ రైడర్లు ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారినపడి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. తెలంగాణలో ఈగల్ ఫోర్స్, పోలీసు శాఖ సమన్వయంతో డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

దేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ జాతీయ సమైక్యతే అందరి లక్ష్యమని పేర్కొన్నారు. ఐక్యత, సామాజిక బాధ్యతను చాటిచెప్పడంతోపాటు డ్రగ్స్ దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఉద్దేశంగా మాదకద్రవ్యాల పై పోరాటం అనే ఇతివృత్తం తో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 2029 డిసెంబర్ నాటికి డ్రగ్స్ మాదక ద్రవ్యాల రహిత భారత్ , నశా ముక్త



భారత్ సహకారానికి అందరం కలిసి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లుగా డిజిపి వివరించారు.

తెలంగాణ పోలీస్ సిబ్బంది కూడా రైడ్ లో పాల్గొన్నారు. రైడర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలని డిజిపి సూచించారు. ఈ ర్యాలీలో పాల్గొంటున్న బైక్ రైడర్లు వివిధ ప్రాంతాల మీదుగా ప్రయాణించి అక్టోబరు 30 నాటికి గుజరాత్‌లోని కెవడియాకు చేరుకోనున్నారు. అక్టోబరు 31న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్కడ నిర్వహించే జాతీయ ఐక్యతా/ రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో డిజిపి తో పాటుగా ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య,

హైదరాబాద్ సిపి సజ్జనార్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారి విక్రమ్, నార్కటిక్స్ కంట్రోల్ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ విశాల్ తో పాటుగా పోలీసు అధికారులు సిబ్బంది, ఎన్ సి సి విద్యార్థులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కుల మతాలకు సంబంధం లేని సంభురమే బతుకమ్మ పండగ



- అంబేద్కర్ విశ్వవిద్యాలయ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి

అంబేద్కర్ వర్శీటీలో ఘనంగా బతుకమ్మ సంభరాలు

హైదరాబాద్, అక్టోబర్ 17, జన తెలంగాణ

2026: డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయలో బతుకమ్మ పండగా సంభరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి, మహిళాభివృద్ధి విభాగ ఇంచార్జ్ ప్రొ.కె. రాణి రజిత మాధురి ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు ప్రొ. చక్రపాణి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బతుకమ్మ పండగ విశిష్టతను వివరించారు. కుల మతాలతో, ప్రాంతాలతో సంబంధం లేకుండా మహిళలు అంతా కలిసి నిర్వహించుకునే పుష్పాలను పూజించుకునే సంభరమే బతుకమ్మ పండగ అని ప్రొ. ఘంటా చక్రపాణి వివరించారు. విశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రొ.పల్లవీ కట్టే; ప్రొ. రజని, ప్రొ. చంద్రకళ, డా. ఎ. రమా దేవి; మంజుల, సులోచన, సుహాసిని, రుశేంద్ర మణి, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు, అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు కాంతం ప్రేమ్ కుమార్, డా. యాకేష్ దైద, పాండు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో క్షేత్ర పర్యటన: కాలీఫ్లవర్, షేడ్ నెట్ హౌస్, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ కే. సురేంద్రమోహన్ ఐఏఎస్

ఎల్‌నినో నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి
యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు, స్ప్రింక్లర్ ద్వారా సేద్యం చేయాలి
ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్ పరికరాలు, సబ్సిడీ విత్తనాలు అందజేయాలని ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 17: జన తెలంగాణ

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్ ఐఏఎస్ శనివారం సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు.

కోదాడ మండలంలో కాలీఫ్లవర్ అంత క్షేత్ర సందర్శనలి

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కాలీఫ్లవర్ సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను స్వయంగా పరిశీలించారు. రైతు ఖాజామియా 6 ఎకరాల్లో కాలీఫ్లవర్ సాగు చేస్తున్నారు.

ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలు, సబ్సిడీ విత్తనాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్‌లో రైతులు వరికి బదులుగా ఆరుతడి



పంటలను స్ప్రింక్లర్ సేద్య పద్ధతిలో సాగు చేసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై రైతు వేదికల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా రైతులు తమకు సబ్సిడీపై విత్తనాలు అందజేయాలని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి స్వయంగా పొలాలను సందర్శించి సూచనలు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కొర్లపహాడ్‌లో షేడ్ నెట్ హౌస్ సందర్శన

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామంలో సమీకృత ఉద్యానాభివృద్ధి మిషన్ (వీ×ణ×) పథకం కింద ఏర్పాటు చేసిన షేడ్ నెట్ హౌస్‌ను పరిశీలించారు. రైతు ఆలం మౌనిక ఈ షేడ్ నెట్ హౌస్‌లో ఆకుకూరలు, ఉల్లిని సాగు చేస్తున్నారు. అలాగే గ్రోబ్యాగుల్లో అల్లం, పసుపు పంటలను ఒక్కో పంటకు 13,500 మొక్కలను పెంచుతున్నారు. పసుపులో మేఘాలయ రకం, అల్లంలో రియో డి జెనీరో రకం సాగు చేస్తున్నారు . ¬ా ప్లాంట్ ద్వారా ఫెర్టిగేషన్ పద్ధతిలో పోషకాలు అందిస్తున్నారు.

రైతులు మౌనిక, హారిక ఇద్దరూ ఏడాది కాలంగా ఈ సాగు చేస్తున్నారు. ఈ యూనిట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు వీ×ణ× పథకానికి పంపినట్లు అధికారులు తెలిపారు. కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి అధికారులకు సూచించారు.

ఆరెగూడెంలో పత్తి క్షేత్రాల పరిశీలన

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో పత్తి పంట క్షేత్రాలను సందర్శించారు. రైతులతో ముచ్చటించి, పంట పరిస్థితి, సాగులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనల్లో ఆయా జిల్లాల జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

వాతావరణ పరిశోధన ఫలాలు ప్రజలకు చేరాలి

పుణె ఐఐటీఎంలో తొలి సీఎస్ఎస్ఐఎఫ్ సంప్రదింపుల సమావేశం
80కిపైగా సంస్థల నుంచి 150 మందికిపైగా ప్రతినిధుల భాగస్వామ్యం

వాతావరణ శాస్త్ర పరిశోధనలను ప్రజలకు ఉపయోగపడే సేవలుగా మలచడం, ప్రభుత్వ విధానాలు, వివిధ రంగాల నిర్ణయాలకు అవసరమైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పుణెలో కీలక సమావేశం జరిగింది. కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం) శనివారం 'క్లైమేట్ సైన్స్ ఇంటు సర్వీసెస్ ఫర్ ఇండియా ఫోరం' (సీఎస్ఎస్ఐఎఫ్) తొలి భాగస్వామ్య పక్షాల సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించింది.

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 80కిపైగా సంస్థల నుంచి 150 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖలు, పరిశోధన, విద్యాసంస్థలు, సేవలందించే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం, ప్రైవేటు రంగ ప్రతినిధులు వాతావరణ సమాచార అవసరాలపై చర్చించారు.

ఐఐటీఎం డైరెక్టర్ డాక్టర్ ఎ. సూర్యచంద్రరావు స్వాగతోపన్యాసం చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కె. దధ్వాల్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఐఐటీఎంలోని సెంటర్ ఫర్ క్లైమేట్ చేంజ్ రీసెర్చ్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సువర్ణ ఫడ్నవీస్



సమావేశ లక్ష్యాలను వివరించారు.

దేశానికి వాతావరణ సేవల సమాచార వ్యవస్థ అవసరంపై ప్రపంచ వాతావరణ సంస్థలోని క్లైమేట్ అప్లికేషన్స్ అండ్ సర్వీసెస్ విభాగం మాజీ అధిపతి డాక్టర్ రూపా కుమార్ కొల్లి ప్రసంగించారు. విధాన నిర్ణయాలకు ఉపయోగపడే వాతావరణ మార్పుల సమాచారం అవసరమని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త అమర్‌దీప్ రాజు వివరించారు. వాతావరణ నమూనాలు, గణాంకాలు, పరిశోధన ఆధారిత సమాచార ఉత్పత్తులపై సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ స్వప్న పనిక్కల్ అవగాహన కల్పించారు.

రంగాలవారీగా నిర్వహించిన చర్చల్లో జలవనరులు, వ్యవసాయం, ఆహార భద్రత, విపత్తుల నిర్వహణ, ముప్పు తగ్గింపు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. తీవ్రమైన వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, కార్చిచ్చుల ప్రభావం, ప్రజారోగ్య అవసరాలపై ప్రతినిధులు చర్చించారు. పునరుత్పాదక ఇంధనాలకు మార్పు, బీమా, ఆర్థిక నష్టాల అంచనాలో వాతావరణ సమాచారం వినియోగాన్ని పరిశీలించారు.

సముద్ర ఉష్ణ తరంగాలు, సముద్ర జీవ ఉత్పాదకత, తీరప్రాంతాల ముప్పులు, భవిష్యత్ వాతావరణ అంచనాలపైనా చర్చలు జరిగాయి. పరిశీలనల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆచరణలో ఉపయోగపడే సేవలుగా మార్చేందుకు అవసరమైన విధానాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

వివిధ రంగాల ప్రతినిధులు తమకు అవసరమైన వాతావరణ సమాచారం, క్షేత్రస్థాయి సవాళ్లు, సేవలపై అంచనాలను తెలియజేశారు. సమావేశంలో వచ్చిన సిఫార్సులు వాతావరణ శాస్త్రం, ప్రభుత్వ విధానాలు, సామాజిక అవసరాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడనున్నాయి. భారత వాతావరణ శాఖ, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, భారతీయ రిజర్వు బ్యాంకు, ఇన్‌కాయిస్, భారత వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలతోపాటు పలు రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. శాస్త్రీయంగా విశ్వసనీయమైన, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన వాతావరణ సేవల అభివృద్ధికి సీఎస్ఎస్ఐఎఫ్ ద్వారా నిరంతర సంప్రదింపులు కొనసాగించనున్నారు.

సింగరేణి భవిష్యత్తుకు మన శ్రమే పునాది

కార్మిక సంక్షేమం, సంస్థ విస్తరణే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
సింగరేణీయులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షల లేఖ

అక్టోబరు 17: బతుకమ్మ, దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త గనుల సాధన, థర్మల్, సోలార్ రంగంలో బహుముఖ విస్తరణకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో పోటీని ఎదుర్కొంటూ సంస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భూగర్భ, ఉపరితల గనుల్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ కార్మికులు వెలికితీసే బొగ్గు తెలంగాణ విద్యుత్ అవసరాలకు, రాష్ట్ర అభివృద్ధికి చోదక శక్తి అని అన్నారు. ఎల్ నినో ప్రభావం వంటి వాతావరణ సవాళ్ల వేళ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా నిరంతరంగా జరిగేలా మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మారుతున్న బొగ్గు మార్కెట్‌లో ఇతర సంస్థలతో పోటీపడాలంటే నాణ్యమైన బొగ్గును సరసమైన ధరకు అందించడం, ఉత్పాదకత పెంచడం, అనవసర ఖర్చులను తగ్గించడం అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, యాజమాన్యం సమన్వయంతో పనిచేయాలని, యంత్రాలను పూర్తి పని గంటలు సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భద్రతకు ఎట్టి పరిస్థితుల్లోనూ



రాజీపడకూడదని, ప్రతి కార్మికుడు క్షేమంగా ఇంటికి చేరడమే తొలి విజయమని స్పష్టం చేశారు. 137 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని భావితరాలకు మరింత బలంగా అందించేందుకు కొత్త గనుల సాధనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గనికి అవసరమైన అనుమతులు సాధించి ఉత్పత్తి ప్రారంభించామని, తాడిచెర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు పొందామని చెప్పారు. మణుగూరు ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్-2 డిప్ సైడ్ బ్లాక్‌ను వేలం ద్వారా దక్కించుకున్నామని, సత్తుపల్లి-3, కోయగూడెం-3 బ్లాక్‌లను తిరిగి సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని వివరించారు. బొగ్గుతో పాటు విద్యుత్, పునరుత్పాదక ఇంధనం, బంగారం, రాగి, ఇతర కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థను విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి చర్యలు

కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఇటీవల నిర్వహించిన సమీక్షలో పలు ఆదేశాలు ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని, మారు పేర్లకు సంబంధించిన సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు. సింగరేణి భూముల్లో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు నెహ్రూ హౌసింగ్ కాలనీల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల స్థానంలో కొత్త నివాసాల నిర్మాణం, కార్మిక కాలనీల అభివృద్ధి, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు, క్యాథ్ ల్యాబ్ సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినట్లు వివరించారు. ఆరు నెలలకొకసారి సేఫ్టీ కిట్లు పంపిణీ చేయాలని, పెర్ఫ్యూ, అలవెన్సులపై ఆదాయపు పన్నుకు సంబంధించిన కార్మికుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.1,754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం, అంటే సుమారు రూ.596 కోట్లను కార్మికులకు లాభాల వాటా బోనస్‌గా పంపిణీ చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి రెగ్యులర్ ఉద్యోగికి సగటున రూ.1,53,912 అందిందని, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లించినట్లు చెప్పారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా అందించడం వారి కృషికి ఇచ్చే గుర్తింపని అన్నారు.

"సింగరేణి విస్తరణకు అవసరమైన చొరవ తీసుకోవడం మా బాధ్యత. సంస్థను శ్రమతో, ఐక్యతతో అత్యుత్తమంగా తీర్చిదిద్దడం మీ వంతు. ఈ సంస్థను మన పూర్వీకులు కష్టపడి నిర్మించారు. దాన్ని కాపాడి, మరింత అభివృద్ధి చేసి భావితరాలకు అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత" అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

శిశు ఆహారంలో అదనపు చక్కెరలకు అడ్డుకట్ట

ఆరు నెలలలోపు శిశువుల ఉత్పత్తుల్లో సుక్రోజ్, ఫ్రక్టోజ్ కలపడంపై నిషేధ ప్రతిపాదన
ముసాయిదా సవరణ విడుదల చేసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ

ఆరు నెలలలోపు శిశువుల కోసం తయారుచేసే ఆహార ఉత్పత్తుల్లో సుక్రోజ్, ఫ్రక్టోజ్ చక్కెరలను కలపడాన్ని నిషేధించాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రతిపాదించింది. శిశువుల పోషకాహార ప్రమాణాలను మరింత పటిష్ఠం చేసేందుకు 'ఆహార భద్రత, ప్రమాణాలు--శిశు పోషకాహార సవరణ నిబంధనలు, 2026' ముసాయిదాను అక్టోబర్ 16న కేంద్ర గెజిట్‌లో ప్రచురించింది.ప్రస్తుతం అమల్లో ఉన్న 2020 నిబంధనలు పుట్టినప్పటి నుంచి 24 నెలల వయస్సు వరకు పిల్లలకు ఉద్దేశించిన వివిధ శిశు ఆహార ఉత్పత్తుల పోషక కూర్పు, నాణ్యత, భద్రతా ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయి. వీటిలో కార్బోహైడ్రేట్ల వనరులుగా లాక్టోజ్, గ్లూకోజ్ పాలిమర్లకు ప్రాధాన్యం ఉంది. అవసరమైన సందర్భాల్లో మాత్రమే నిర్దేశిత పరిమితులకు లోబడి సుక్రోజ్, ఫ్రక్టోజ్‌లను కలిపేందుకు ప్రస్తుత నిబంధనలు అనుమతిస్తున్నాయి.తాజా ముసాయిదాలో ఆరు నెలలలోపు శిశువులకు ఉద్దేశించిన ఉత్పత్తుల్లో సుక్రోజ్, ఫ్రక్టోజ్‌లను కలపకూడదనే ప్రత్యేక నిబంధనను ప్రతిపాదించారు. జీవితంలోని తొలి ఆరు నెలలు ఎదుగుదల, వికాసానికి కీలకమైనందున, ఆ వయస్సుకు తగిన పోషక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల తయారీ ఉండాలన్నది ఈ చర్య ఉద్దేశమని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది.చిన్న వయస్సులోనే అదనపు చక్కెరలకు అలవాటుపడటంతో ముడిపడిన ఆహారపరమైన ముప్పులు, బాల్య ఊబకాయం తదితర ఆరోగ్య సమస్యలపై విస్తృత ప్రజారోగ్య చర్యలకు ఈ ప్రతిపాదన తోడ్పడనుందని పేర్కొంది. తొలి ఆరు నెలలు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే ప్రజారోగ్య సిఫార్సులకు అనుబంధంగా ఈ ప్రమాణాలను బలోపేతం చేస్తున్నట్లు వివరించింది.

60 రోజుల్లో అభ్యంతరాలు, సూచనలకు అవకాశం

ఈ ప్రతిపాదన ప్రస్తుతం ప్రజాభిప్రాయ సేకరణ దశలో ఉంది. నోటిఫికేషన్‌తో కూడిన అధికారిక గెజిట్ ప్రతులు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీ నుంచి 60 రోజుల్లో సంబంధిత వర్గాలు తమ అభ్యంతరాలు, సూచనలు సమర్పించవచ్చు. నిర్ణీత గడువులో అందిన అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ఎఫ్ఎస్ఎస్ఏఐ సవరణపై తుది నిర్ణయం తీసుకోనుంది.

మెట్రో రైల్ భవన్ లో బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెట్రో రైల్ సంస్థలో పని చేస్తున్న మహిళా సిబ్బంది బతుకమ్మను అలంకరించి, పూజలు చేసారు. వేడుకలలో హెచ్ఎంఆర్ఎల్ ఉద్యోగులు పాల్గొని, తెలంగాణ వైభవాన్ని చాటారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తెలంగాణ అంతా విస్తృతంగా జరుగుతున్న సంబరాలలో భాగంగా హెచ్ఎంఆర్ఎల్ ఉద్యోగులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం డి. ముజీబ్

కరీంనగర్ అక్టోబర్ 17 జన తెలంగాణ

కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం రోజున బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో ప్రముఖ పాత్రికేయుడు, అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ షోయబ్ ఉల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్నే ఆయుధంగా చేసుకుని అక్షర పోరాటం చేసిన ధైర్యశాలి, మహనీయుడు షోయబ్ ఉల్లా ఖాన్ అని కొనియాడారు.

ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన పోరాట పటిమ నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడు , నిర్భయ జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మైనార్టీ మోర్చా ప్రతినిధులు,సమీయుల్లా అహ్మద్, మొహమ్మద్ సైద్, అబూబకర్, ఫయాజ్ చిస్తి, సర్దార్, మహమ్మద్ ఆతీఫ్, అమీర్, రౌఫ్ తదితరులు కార్యకర్తలు పాల్గొని అమరవీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ సేవలను గుర్తుచేసుకున్నారు.

కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలు తీవ్ర అసంతృప్తి

హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బీసీలకు చట్టసభల్లో అవకాశం లేదనీ
కాంగ్రెస్ ప్రభుత్వం లో అవకాశం లేదనీ నామినేట్ పోస్టుల్లో కూడా బీసీలకు ప్రాతినిధ్యం లేద
కొందరు బీసీలు తీవ్రంగా అసంతృప్తితో ఉన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీల శాతం 60 ఉన్నప్పటికీ బీసీలు అసంతృప్తితోనే ఉన్నారు
గవర్నర్ కోట ఎమ్మెల్సీ సీటు ఖమ్మం జిల్లా బీసీలకే కేటాయించాలనీ
2014 ,2018, 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రాతినిధ్యం ఏమి లేదు
ఖమ్మం ఉమ్మడి జిల్లాకు శాసనసభ గాని ఎంపీ గాని ఎమ్మెల్సీ గాని రాజ్యసభ గాని ఒక్కసారి కూడా కేటాయించలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 60 శాతం ఉన్న బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి బీసీలు ఎంతో కృషి చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ ఎమ్మెల్సీ ఇవ్వడం లేదని నాయకులు అసంతృప్తితోనే ఉన్నారు కెసిఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ ఆపరేషన్ చైర్మన్గా అవకాశం కల్పించి ఉమ్మడి జిల్లాలో బీసీలకు న్యాయం చేసినప్పటికీ బీసీలు కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీలకు న్యాయం జరగట్లేదని రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది నవంబర్లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీలు
గవర్నర్ కోటలో ఉన్న మూడు ఎమ్మెల్సీలలో ఒకటి ఎమ్మెల్సీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీలకు కేటాయిస్తే బీసీల్లో ఉన్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో పరిష్కారం జరుగుతుందని పలువురు బిసి నాయకులు కోరుతున్నారు

హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ కార్నివాల్

హైదరాబాద్ అక్టోబర్ 17 జన తెలంగాణ

తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయ కళలు, స్థానిక వ్యాపారాలను వేడుకగా జరుపుకునే సాయంత్రం

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నవీనూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద 2026 అక్టోబర్ 18వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి బతుకమ్మ కార్నివాల్ నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పుష్పాల పండుగ బతుకమ్మలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ట్యాంక్ బండ్ పండుగ శోభతో కళకళలాడనుంది. తెలంగాణ కళా సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించనున్నారు. బతుకమ్మ సంబరాలతో పాటు ఒగ్గు కథ, చిందు భాగవతం, పేరిణి నృత్యం వంటి సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

సందర్శకుల కోసం ఆహార పదార్థాలు, హస్తకళా వస్తువులు, ఆభరణాలు, చేనేత వస్త్రాలు, దుస్తులు, సంప్రదాయ ఉత్పత్తులకు సంబంధించిన వివిధ స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు, వ్యాపారవేత్తలు తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ఈ స్టాళ్లు వేదికగా నిలవనున్నాయి.

ఈ వేడుకల ద్వారా తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడం, స్థానిక వ్యాపారాలకు మద్దతు అందించడం, ప్రాంతీయ కళలు, హస్తకళలు, వంటకాల ప్రత్యేకతలను ప్రజలకు పరిచయం చేస్తూ అందరినీ ఒకచోట చేర్చడం హెచ్ఎండీఏ లక్ష్యంగా పెట్టుకుంది.

ట్యాంక్ బండ్ వద్ద జరిగే ఈ ఉత్సవాల్లో పాల్గొని, బతుకమ్మ పండుగ సంస్కృతిని, పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించాలని హైదరాబాద్ నగర ప్రజలకు, సందర్శకులకు హెచ్ఎండీఏ ఆహ్వానం పలుకుతోంది.

అనంతగిరి అయ్యప్ప దేవాలయంలో 11వ రోజు అన్నదాన కార్యక్రమం

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 11,వ రోజు సుమారుగ 210 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు, దాతలుగా మహారాజపోశకులు బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి. పసుమర్తి హరిప్రకాష్ – ప్రత్యూష దంపతులు దాతలుగావ్యవహరించినారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు , పందిరివీరయ్య ,తిరుపతిరావు పి. నరసింహారావు,సట్టు యాదగిరి,మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు..

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 18, 2026

నూతన నిర్మాణ పనులకు భూమిపూజ

మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం
చౌడాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో మహిళా సంఘం భవనాల నిర్మాణ పనులు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారత, స్వయం సమృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక కృషితో చౌడాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు ఒక్కో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో మహిళా సంఘం భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి అని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి మహిళా సంఘం భవనం వద్ద బాత్రూమ్, వాష్‌రూమ్ నిర్మాణానికి అదనంగా రూ.1 లక్షా 20 వేల చొప్పున నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా చౌడాపూర్ మండలంలోని మహిళా సంఘం భవనం వద్ద మంజూరైన బాత్రూమ్ నిర్మాణ పనులకు ముగ్గు వేసి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ అధికారులతో,ప్రజా ప్రతినిధులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి, సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.
మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించడంతోపాటు బాత్రూమ్‌లు,వాష్‌రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా మహిళలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.మహిళా సంఘాల సమావేశాలు,పొదుపు సంఘాల కార్యకలాపాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.చౌడాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు మహిళా సంఘం భవనాలు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన పరిగి ఎమ్మెల్యే డా.టి. రామ్మోహన్ రెడ్డి కి మహిళల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మంజూరైన నిర్మాణ పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు,జిల్లా డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు, మండల అభివృద్ధి అధికారి (ఇన్‌చార్జ్) వెంకన్న గౌడ్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్,ఎఫ్ఏ అశ్విన్, గ్రామ సర్పంచ్ రజిత నర్సింహులు,ఉప సర్పంచ్ ఏర్ల రాములమ్మ శ్రీను,వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ నాయకులు రఘు, కృష్ణయ్య, చెన్నయ్య, కటికే యాదిలాల్, చెన్నయ్య,బాల కిష్టయ్య,నరేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మల్కాజిగిరిలో ఘనంగా శ్రీరామ మందిర్ సేవా మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు..



ఓల్డ్ మల్కాజిగిరిలో శ్రీరామ మందిర్ సేవా మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు సేవా మండలి సభ్యులు అన్నదానం, అల్పాహారం అందిస్తూ తమ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.
ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం సుమారు 300 మంది భక్తులకు అన్నదానం నిర్వహించగా, సాయంత్రం స్వామీజీలతో పాటు సుమారు 500 మంది భక్తులకు అల్పాహారం అందించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేకంగా మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహా హారతిలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తున్నారు.ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో శ్రీరామ మందిర్ సేవా మండలి కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.
కమిటీ సభ్యులు:
జీడీ సాయికుమార్, జీడీ బాలచందర్, సోమలింగం, అనిల్ కుమార్, పృథ్వీ, చరణ్‌జిత్, జీడీ సందీప్, వెంకట్ మణి, చంటి, వంశీ, చరణ్, రాకేష్, రితేష్, చందు, చందు, సాయికుమార్, కార్తీక్, రాంపల్లి సాయి, యశ్వంత్, నిఖిల్, డి. సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుతూ కొనసాగుతున్నాయి.

టిడిపి తీర్థం పుచ్చుకున్న ycp నాయకులు,,,

స్థానిక ఎన్నికల వేళ కోవూరులో వైసీపీకి షాకుల మీద షాకులు.. టీడీపీలోకి 30 మందికిపైగా కీలక నేతలు
-- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరికలు
-- బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన నేతల చేరిక
-- ఉదయం టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి
-- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నేతల వెల్లడి



కోవూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరింది. బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు 30 మందికిపైగా శనివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీపీఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో వచ్చిన నేతలకు వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు నేతల ఇళ్లకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెళ్లడంపై బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో 30 మందికిపైగా నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతుల మార్గదర్శకత్వంలో పనిచేస్తామని, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

టీడీపీలోనే కొనసాగాలని సీనియర్ నేత నిర్ణయం

మరోవైపు, ఇటీవల తెలుగుదేశం పార్టీని వీడాలనే ఆలోచన చేసిన బుచ్చిరెడ్డిపాళెం సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకుని పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. శనివారం ఉదయం కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి నివాసంలో పార్టీ పెద్దలతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ప్రకటించారు. అనంతరం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి గారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలందరితో సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.
ఒకవైపు పార్టీని వీడాలనే ఆలోచన చేసిన సీనియర్ నేత తిరిగి టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకోవడం, మరోవైపు వైఎస్సార్‌సీపీకి చెందిన 30 మందికిపైగా కీలక నేతలు తెలుగుదేశం పార్టీలో చేరడం కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ పరిణామాలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్‌ని మరింత పెంచాయి.

అమ్మవారి నామస్మరణతో మార్మోగిన నవరాత్రి వేడుకలు



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సాయి గాయత్రి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.
చింతకింది మల్లేష్, చింతకింది సాయి కిరణ్, సాయి శరణ్, గంగపుత్ర సాయి, నేత, ఒగ్గు శ్రీధర్, వినోద్, సాయి కాంత్, గణేష్, వైష్ణ, శ్రీనివాస్ రావు, రాకేష్, అక్షిత్, అశోక్, మంద ఈశ్వర్, స్వర్గం బాబురావు, కర్నాటి ఆనంద్ కుమార్, గబ్బెట రాజు, వల్లపు కృష్ణమూర్తి, తౌటం సతీష్, తిరుమల రవి, దిండిగల్ శ్రీకాంత్, తిరుమల సంతోష్, వల్లపు మురళి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి టిడిపి చైర్పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి

కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ గా దొడ్ల విజయలక్ష్మిఅభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నియమించడం జరిగింది బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఆఫీసులో ఈరోజు తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్ వేయడం జరిగింది . పత్రికా విలేకరులతో ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరం ముందు ఉన్న బుచ్చిరెడ్డిపాలెం ఇప్పుడు ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే అయినా తర్వాత బుచ్చిరెడ్డిపాలెం ప్రజలే చూశారు రేపు ఎలక్షన్లో కూడా ప్రజలే నిర్ణయిస్తారు అధిక మెజారిటీతో గెలిచి బుచ్చి రెడ్డిపాలెం చైర్ పర్సన్ గా మీ ముందుకు వస్తానని ఆమె చెప్పారు.



కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ప్రకటన..

వైసీపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించిన ఆదాల, నల్లపరెడ్డి..



95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,,

కోవూరు: నేడు కోవూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంటు సభ్యులు, వైసీపీ నెల్లూరు పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు, మాజీ మంత్రివర్యులు, వైసీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారు కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు..
కోవూరు మండలం
జడ్పీటీసీ అభ్యర్థి:
కోవూరు -- తోడేటి మహేష్
ఎంపీటీసీ అభ్యర్థులు:
1. మోడేగుంట--చెర్లోపాలెం -- పాలిచర్ల సుప్రియ
2. గంగవరం -- చలంచర్ల లక్ష్మి
3. పోతిరెడ్డిపాలెం-1 -- కాకి జ్యోతి
4. పోతిరెడ్డిపాలెం-2 -- ఏకశిరి శ్రీలక్ష్మి
5. పడుగుపాడు-1 -- మల్లవరపు చిరంజీవి
6. పడుగుపాడు-2 -- బెల్లంకొండ నవీన
7. కోవూరు-2 -- పాదర్తి కామాక్షి
8. కోవూరు-3 -- రెడ్డిపోగు కల్పన
9. కోవూరు-4 -- తమ్మిశెట్టి వెంకయ్య
10. కోవూరు-5 -- షేక్ షబ్రిన్
11. కోవూరు-6 -- మనుబోలు సతీష్ రెడ్డి
12. కోవూరు-7 -- బలంరెడ్డి చెంచురెడ్డి
13. పాటూరు-1 -- నాగిశెట్టి మౌనిక
14. పాటూరు-2 -- అద్దూరు నాగరాజు
విడవలూరు మండలం
జడ్పీటీసీ అభ్యర్థి:
విడవలూరు -- యాటగిరి శృతి
ఎంపీటీసీ అభ్యర్థులు:
1. విడవలూరు -- చౌటూరు వెంకటరమణమ్మ
2. ముదివర్తి -- నెల్లూరు హరి
ఇందుకూరుపేట మండలం
సర్పంచ్ అభ్యర్థి:
మైపాడు -- సంఘం వెంకయ్య
ఎంపీటీసీ అభ్యర్థులు:
1. మైపాడు-1 -- మాచర్ల విమలాకర్
2. మైపాడు-2 -- ఎల్లంగారి లక్ష్మి
ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాగారం





రాము చారి
జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో రాము చారి నేతృత్వంలో అమ్మవారి జాగారం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మందా జగన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మందా జగన్ మాట్లాడుతూ.. అమ్మవారి నామస్మరణతో జాగారం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీజేపీ సీనియర్ నాయకుడు రవి ప్రసాద్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్, పంపరి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 18, 2026

నేడు డిప్యూటీ సీఎం పర్యటనకు సింగరేణి సర్పంచులు సన్నద్ధం కావాలి

రంజిత్ కుమార్



కారేపల్లి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం (అక్టోబర్ 18న) ఏన్కూరు మండలం నాచారం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో సింగరేణి మండల సర్పంచులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు నాచారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని డిప్యూటీ సీఎం దర్శించుకుంటారని, అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. ఉదయం 11.30 గంటలకు సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు.
సింగరేణి మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులు సకాలంలో నాచారం చేరుకోవాలని కోరారు. సమయపాలన పాటిస్తూ సమన్వయంతో వ్యవహరించి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వాయిల సింగవరంలో ఘనంగా మహా అన్నదానం





అనంతగిరి: మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో ముదిరాజ్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా యువత ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు.
ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు యువతలో ఐక్యతనుపెంపొందిస్తాయని గ్రామ పెద్దలుకొనియాడారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ కంటూ రమాదేవి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మత్స్య సంఘం అధ్యక్షుడు కంటూ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను ట్రాలి ఆటోలను పట్టుకున్న మైనింగ్ అధికారులు



బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలంలోని నీలా గ్రామంలోని పసుపు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పేపర్ మిల్ గ్రామానికి చెందిన దిల్వాద్ పాషా ఆషాబ్ఖాన్ అనే వ్యక్తులకు చెందిన టిప్పర్లను మైనింగ్ శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకొని ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు దీనితో పాటు 3 ట్రాలి ఆటోలను కూడా పట్టుకున్నారు.రెండు టిప్పర్ల మీద కేసు నమోదు చేసి సిజ్ చేసినట్లు ఎడపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ముత్యాల రమ పేర్కొన్నారు దినితో పాటు పట్టుకున్న మూడు ట్రాలి ఆటోల మీద కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు తెలియజేశారు అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రావాణ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ముత్యాల రమ హెచ్చరించారు

అడ్లూరు గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ

చింతలపాలెం మండలం అడ్లూరు గ్రామంలో ఒకరికి డెంగ్యూ పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో గ్రామంలో పారిశుధ్య, నివారణ చర్యలు చేపట్టారు. సర్పంచ్ జెట్టి నాగిరెడ్డి, గ్రామ కార్యదర్శి రవీంద్ర ఆధ్వర్యంలో గ్రామంలో ఫాగింగ్ నిర్వహించారు. అలాగే గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సీహెచ్. రాజ్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ సీహెచ్. అఖిల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



వికలాంగుడైన నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



మోతే : సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న వికలాంగ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మోతె మండలం సర్వారం గ్రామ పంచాయతీ పరిధి రాముని తండాకు చెందిన హలావత్ వీర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. హలావత్ వీర, భార్య విజయ లంబాడ సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలు. వీర అంగవైకల్యంతో వ్యవసాయ పనులు కూడా చేసుకోలేని దుస్థితిలో ఉన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది.
వర్షం వస్తే చెరువులా మారే ఇల్లుప్రస్తుతం ఉంటున్న ఇంటి పైకప్పు నుంచి నీరు కారి ఇల్లంతా నిండిపోతోందని, వర్షం వస్తే ఇతరుల ఇళ్లలో తలదాచుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇల్లు కోసం పలుమార్లు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసినా మంజూరు కాలేదని తెలిపారు.అధికారులు తమ నివాసాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అర్హతను బట్టి ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలనికోరుతున్నారు.

పండుగ శాపింగ్ వేళ ట్రాఫిక్ జామ్



తెలంగాణాలో అత్యంత వైభవంగా జరిపే విజయదశమి పండుగ సందర్భంగా చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రక్కల గ్రామిణ ప్రాంతలా ప్రజలు పండుగ శాపింగ్ కొరకు బోధన్ పట్టణానికి ప్రజలు భారీగా వస్తుండడంతో పట్టణంలోని వ్యాపార సముదాయాలన్నీ కళ కళ లాడుతున్నాయి ఈ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ జామ్ అవుతుంది ఈ ట్రాఫిక్ ను ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేసి ట్రాఫిక్ ను పునరుద్దరిస్తున్నారు.

బోధన్ లో మైనారిటీలు విద్యాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మలక్ పేట్ ఎమ్మెల్యే కు వినతి



ఆమ్ ఆద్మీ పార్టీ బోధన్ ఇన్ చార్జీ జూనైద్ అహ్మద్ ఖలీల్ బోధన్ పర్యటనకు వచ్చిన మలక్‌పేట్ ఎమ్ ఐ ఎమ్ ఎమ్మెల్యే అహ్మద్ బలాలా దృష్టికి, షక్కర్ నగర్‌లోని మధు మాలంచ హైస్కూల్‌లో మైనారిటీ విద్యార్థులు ఉర్దూను ప్రథమ భాషగా చదువుకునే అవకాశం కల్పించాలనే దీర్ఘకాలిక సమస్యను తీసుకువెళ్లారు గత రెండు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ని కోరారు .తెలంగాణ విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం వెంటనే స్పందించి, ఉర్దూను ప్రథమ భాషగా ఎంచుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు
ఉర్దూ మా భాష, మా గుర్తింపు, మా హక్కు! ఈ హక్కును పరిరక్షించడంలో పాటు పడాలని కోరారు

యస్ ఐ ఆర్ ను రద్దు చేసి జ్ఞానేష్కుమార్ ను తొలగించాలి



యన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు బోధన్ పట్టణంలోని ఆర్ డి కార్యాలయంలో యన్ పి ఆర్ డి కమిటీ జిల్లా అధ్యక్షులు గైని రాములు,యన్ పి ఆర్ డి వికలాంగుల హక్కుల నిజమాబద్ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఎసాల గంగాధర్ ఆధ్వర్యంలో న్ పి ఆర్ డి ఆయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతోలగించాలనుకుంటున్న 13 కోట్ల ఆపేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆర్ డి ఓ అందుబాటులో లేకపోవడంతో పరిపాలాన అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామాల నుండి వచ్చిన ఎన్ పి ఆర్ డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీశ్రీశ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ ఆలయంలో కన్నులపండువగా దేవీ నవరాత్రుల వేడుకలు





షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు శివ హనుమాన్ కాలనీలో వెలసిన ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో దేవీ నవరాత్రుల మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా కొన సాగుతున్నాయి. నవరాత్రుల వేడుకల్లో భాగంగా శనివారం ఏడవ రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు.
శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం
నవరాత్రుల వేడుకల్లో ఏడవ రోజైన అక్టోబర్ 17, 2026 శనివారం ఉదయం 8 గంటలకు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో విశేష అభిషేకం, సుందర అలంకరణ మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు సకల సంపదలు. అష్టైశ్వర్యాలు.ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ విశేష పూజలు చేపట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి.మంగళహారతులు ఇచ్చారు.
భక్తులకు ఆలయ కమిటీ విజ్ఞప్తి
దేవి నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, గౌరీ పూజా కార్యక్రమాలు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
కావున కాలనీవాసులు. భజన భక్తులు మరియు అమ్మవారి భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో సకాలంలో పాల్గొని. అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా శ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయం అభివృద్ధి కమిటీ కోరింది

యువత ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్ ఆర్టీసీ కాలనీలో వైభవంగా దుర్గామాత ప్రత్యేక పూజలు





యువత పెడదోవ పట్టకుండా ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ హనుమాన్ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.
?ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు.
?అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో షాద్‌నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉత్సవాలు ప్రజలలో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.
?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయ నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్, వార్డు అధ్యక్షులు మల్చలం భిక్షపతి, కౌన్సిలర్లు పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ సర్పంచులు యాదయ్య, రమేష్, సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి, నాయకులు రవి యాదవ్, నారాయణ, రవి నాయక్, శేఖర్, రామరాజు, అరుణ్ కుమార్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు, మాజీ జడ్పీటీసీ సాయికృష్ణ, మల్చలం మురళీ, రాజు, మురళీధర్ గౌడ్, ఎల్లన్న గౌడ్, వినయ్ కుమార్, రమేష్, అరవింద్ పటేల్ భక్తులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

రైతు కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శనివారం కోట మైసమ్మ అమ్మవారిని మహాలక్ష్మి రూపంలో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.
?ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో కొలిచే ప్రతి ఒక్కరిపై అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని.వచ్చే ఏడాది నాటికి రైతు కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.
?ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

యూట్యూబ్ సెన్సేషన్ అజయ్ (ఏయ్ జూడ్) హీరోగా కొత్త సినిమా ప్రారంభం

జన తెలంగాణ సినిమా

యూట్యూబ్ సెన్సేషన్, 'ఏయ్ జూడ్'గా పాపులర్ అయిన అజయ్ హీరోగా తెరకెక్కనున్న కొత్త సినిమా నేడు అధికారికంగా ప్రారంభమైంది. రాము కొప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నెక్సస్ సినిమాస్, స్కైబ్లేజ్ సిల్వర్ స్క్రీన్ బ్యానర్లపై నెక్సస్ శ్రీధర్, దీపక్ ముస్త్యాల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా, ఫహద్ అబ్దుల్ మజీద్ సినిమాటోగ్రాఫర్‌గా, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

రామానాయుడు స్టూడియోస్‌లో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ఈ వేడుకకు చిత్ర బృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. ప్రముఖ దర్శకుడు బి. గోపాల్ గారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, దర్శకుడు హరీష్ శంకర్ గారు తొలి క్లాప్ ఇచ్చారు. దర్శకుడు బుచ్చిబాబు సానా గారు తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు.

ఈ ప్రారంభోత్సవ వేడుకకు బెజవాడ ప్రసన్న థామస్ రెడ్డి ఆదూరి,



డా. పృథ్వీరాజ్ (క్రాంతిదళ్), శ్రీనివాస్ దాసరి (కలోజీ టీవీ), రఘు గంజి (తొలి వెలుగు), బాబు డేగల సత్యం రాజేష్ తదితర ప్రముఖులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.



'గరివిడి లక్ష్మి'కి పవన్ టీమ్ శుభాకాంక్షలు..

ఆనంది టైటిల్ పాత్రలో గౌరీ నాయుడు జమ్ము తెరకెక్కించిన చిత్రం 'గరివిడి లక్ష్మి' . 80, 90ల దశకంలో తెలుగు ప్రజల్ని తన పాటలు.. బుర్రకథలతో ఉర్రూతలూగించిన కళాకారిణి రెడ్డి విజయ లక్ష్మి అలియాస్ గరివిడి లక్ష్మి జీవిత కథగా రూపొందిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమాపై పవన్ కల్యాణ్ టీమ్ ప్రశంసలు కురిపించింది."గరివిడి లక్ష్మి' టీమ్‌కు అభినందనలు. ఈ సినిమా ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఉత్తరాంధ్ర గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఈ సినిమా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. గరివిడి లక్ష్మి పాత్రలో అద్భుతంగా నటించిన నటి ఆనందికి ప్రత్యేక అభినందనలు. అలాగే ఈ స్ఫూర్తిదాయకమైన కథను తెరపైకి తీసుకురావడానికి అంకితభావంతో శ్రమించిన నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు చిత్రబృందానికి శుభాకాంక్షలు" అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పోస్ట్ పెట్టింది.ఇక ఈ సినిమాను 15 సార్లు చూశానని చూసిన ప్రతిసారీ తాను భావోద్వేగానికి గురైనట్లు నిర్మాత విశ్వప్రసాద్ తెలిపారు. టీమ్ రెండేళ్లు కష్టపడి ఈ సినిమాను రూపొందించిందన్నారు. ఈ 'గరివిడి లక్ష్మి' సినిమాకు ప్రోత్సాహం అందించినందుకు ఏపీ మంత్రి నారాలోకేశ్, డిప్యూటీ సీఎం పవన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'రామాయణ'.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: రాజమౌళి



దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' . తాజాగా ఈ మూవీపై అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు."రామాయణం అనేది ప్రతి భారతీయ కథకుడూ చెప్పాలని కలలుకనే అద్భుతమైన కథ. దీన్ని ఇంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది. నటీనటులంతా ఈ పాత్రలకు తమ నటనతో ప్రాణం పోశారు. ఈ సినిమా విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. చిత్రబృందానికి నా శుభాకాంక్షలు" అని రాజమౌళి రాసుకొచ్చారు.ఇక, ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి నటిస్తున్న నటిస్తున్న సంగతి తెలిసిందే. తొలి భాగం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్' ఈ నవంబర్ 5న విడుదల కానుంది . రెండో భాగం 2027 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఓ

'రణబాలి' చూసినవారికి ప్రేమతో హగ్స్: రష్మిక ఎమోషనల్ పోస్ట్



విజయ్ దేవరకొండ , రష్మిక దంపతులు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రణబాలి). రాహుల్ సాంకృత్యాన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలైంది. శింగనమల బొబ్బిలి రణబాలిగా విజయ్ దేవరకొండ నటించగా, ఆయన భార్యగా జయమ్మ పాత్రలో రష్మిక మెరిశారు. ఈ చిత్రంతోపాటు తన పాత్రకు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనపై రష్మిక భావోద్వేగానికి గురయ్యారు. తన ఆనందాన్ని పంచుకుంటూ సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖను పోస్టు పెట్టారు."జయమ్మ..! ఆమె ప్రేమ ఎంతో స్వచ్ఛమైనది. ఓ మహిళగా ఉండటమంటే ఏంటో ఆమె నాకు నేర్పింది. తన ప్రజల కోసం నిలవడం, తనవారిని కాపాడుకోవడం, ప్రేమను పంచడం.. ఇదే నిజమైన స్త్రీత్వానికి అర్థమని తెలియపరిచింది. రణబాలి, జయమ్మలపై కురిపిస్తున్న ప్రేమను చూసి ఎంతో ఆనందం, ఉద్వేగం కలుగుతోంది. 'రణబాలి' మన సామాజిక శక్తిని, దేవుడిపై విశ్వాసాన్ని, సమష్టిగా పోరాడే స్ఫూర్తిని చాటిచెబుతుంది. థియేటర్లలో ఆస్వాదించాల్సిన ఓ అద్భుతమైన అనుభూతి ఈ సినిమా. దర్శకుడు రాహుల్ కృషికి వస్తున్న ప్రశంసలు చూస్తుంటే సంతోషంగా ఉంది. విజయ్.. నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను. ఇప్పుడూ చెబుతున్నాను. నీ కష్టించే గుణానికి నేను అభిమానిని. నువ్వు ఎప్పుడూ కష్టపడి పనిచేస్తుంటావు. ఇప్పుడు నీ కష్టాన్ని అందరూ మెచ్చుకుంటుంటే, నాలో ఆనందం ఉప్పొంగుతోంది. మనసంతా ప్రశాంతతతో నిండిపోయింది. ఇప్పటికే ఈ సినిమాను చూసినవారికి గట్టిగా హగ్స్ ఇచ్చి నా ప్రేమను తెలియజేస్తున్నాను. ప్రేమతో, మీ జయమ్మ" అని రష్మిక తన పోస్టులో పేర్కొన్నారు.



రొమాంటిక్ థ్రిల్లర్ షురూ?

'పెద్ది' చిత్రంతో ఈ మధ్యే తెరపై మెరిసి కుర్రకారుని ఆకట్టుకున్నారు బాలీవుడ్ కథానాయిక జాన్వీ కపూర్. ప్రస్తుతం అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటూ జోరుమీదున్న ఈ తార.. దర్శకుడు ఉమేశ్ బిష్ట్ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. జాన్వీ, శ్రీలీల, సిద్ధార్థ్ గుప్తా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడీ సినిమా గురించి మరో ఆసక్తికర విషయం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. తాజాగా ఈ చిత్ర షూటింగ్‌ను మొదలెట్టినట్లు సమాచారం. "చిత్రబృందం మొదటి షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించింది. ఇందులో జాన్వీ, శ్రీలీల, సిద్ధార్థ్ భాగమయ్యారు. రొమాంటిక్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ ప్రాజెక్ట్ కోసం శ్రీలీల, జాన్వీ కలిసి నటించడం చిత్రానికే ప్రధాన ఆకర్షణగా నిలవనుంద"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఒకే వ్యక్తిని ఇష్టపడే ఇద్దరు మహిళల చుట్టూ తిరిగే లవ్‌స్టోరీగా ఈ సినిమా కథ ఉంటుందని, త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించడానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

ప్రముఖ సంగీత దర్శకుడి కన్నుమూత



ఇండస్ట్రీలో విషాదం చోటుచేసుకుంది. తమిళనాడుకు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు దేవా (75) కన్నుమూశారు. గుండెపోటుతో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు . తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ చిత్రాలకు దేవా పనిచేశారు. దాదాపు 400 సినిమాలకు స్వరాలు అందించిన దేవా.. తమిళ చిత్ర పరిశ్రమలో 'గానా' జానర్ పితామహుడిగా గుర్తింపు పొందారు. దేవా మరణవార్త విని పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.1950లో చెన్నైలో జన్మించిన దేవా.. జె.బి. కృష్ణ శిక్షణలో శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. 1986లో వచ్చిన 'మాట్టుకర మన్నారు'తో ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. తర్వాత పలు భాషల్లో వరుస సినిమాలకు స్వరాలు అందించారు. తెలుగులో 'శ్రీమాన్ బ్రహ్మచారి' సినిమాకు తొలిసారి సంగీతం అందించిన దేవా.. చిరంజీవి హీరోగా వచ్చిన 'మాస్టర్', పవన్ కల్యాణ్ 'తొలిప్రేమ'తో పాటు 'ఆటోడ్రైవర్', 'బాగున్నారా', ' నాగ' తదితర సినిమాలకు పనిచేశారు. రజనీకాంత్ నటించిన 'బాషా', 'అన్నామలై', 'అరుణాచలం' వంటి అనేక సూపర్ హిట్ చిత్రాలకు దేవా సంగీతం అందించారు. అయన కుమారుడు శ్రీకాంత్ దేవా కూడా సంగీత దర్శకుడిగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఇక, తమిళ నటుడు 'జై'.. దేవా మేనల్లుడే.

"నా సోదరుడు దేవా మరణవార్త దిగ్భ్రాంతిని కలిగించింది. ఎప్పుడూ ఉత్సాహంగా ఉండేవాడు. పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగాడు. మేం చాలా సినిమాలకు కలిసి పనిచేశాం. ఆ క్షణాలు నా మనసులో ఎప్పటికీ పదిలంగా ఉంటాయి. అయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" - కమల్ హాసన్

"తమిళ సినిమా సంగీత ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన సంగీత దర్శకుడు దేవా కన్నుమూత చాలా బాధాకరం. అయన సంగీతం, పాటలు మన జ్ఞాపకాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి" - విజయ్ సేతుపతి

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775